ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 04, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు


8లో...

## కొత్తగూడెంలో కోట్ల కలకలం

- టిఫిన్ సెంటర్ యజమాని ఖాతాలో కోట్లు జమ.?


16లో...

## సకాలంలో వైద్యం అందక నిండు గర్భిణీ మృతి

-తల్లి, బిడ్డ మృతికి ఏరియా ఆసుపత్రి వైద్యులే కారణం అంటున్న మృతురాలి కుటుంబసభ్యులు

# ముంపు వాసుల కల నెరవేరేనా?



ముంపు నుండి విముక్తి...
వరద బాధితులకు మనోధైర్యం
వరద ముంపుపై సీఎం ప్రత్యేక దృష్టి
హామీలను అమలు దిశగా సీఎం కార్యాచరణ
బూర్గంపహాడ్ మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరనుందా ..?

భద్రాచలం, ప్రభాతవార్త : కనీవిని ఎరుగని రీతిలో గోదావరి ఉగ్రరూపానికి భద్రాచలం డివిజన్ అతలాకుతలం అయ్యింది. దీంతో ఇక్కడి ప్రజలకు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ జూలై నెలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ముంపు ప్రాంతాల్లో పర్యటించి అనేక హామీలను ఇచ్చి సర్వం కోల్పోయిన వరద బాధితులకు భరోసా కల్పించారు. ఇందులో భాగంగా ముంపునకు గురైన ప్రతి ఇంటికి నిత్యావసరాలతో పాటు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆ హామీని అక్షరాల నిజం చేస్తూ అమలు చేసి ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని నేరుగా బ్యాంకు ఖాతాలోకి జమ చేశారు. ఇటీవల కాలంలో మరికొంతమంది బాధితులు ఆర్థిక సహాయం అందలేదని రోడ్లెక్కి ఆందోళన చేసిన క్రమంలో

2 లో..

## ప్రధానాచార్యుడి.. నియంత పోకడ

- అసలు కాంట్రాక్టర్ ఎవరు?
- పాత కాంట్రాక్టర్ ఎందుకు వెళ్లిపోయాడు?
- అధికారులకు రూ.లక్ష లంచం?
- ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
- అధికారులంతా కుమ్మక్కయ్యారా?
- మందు, విందు కోసం పాత స్క్రాబ్, సిలిండర్లు మాయం
- ప్రిన్సిపాల్, బినామీ కాంట్రాక్టర్ ఏకమై మాయాజాలం
- మందకొడిగా సాగుతున్న విచారణ ?
- జిల్లా బాస్ దృష్టి సారించాలి



2 లో..

## వణికిస్తున్న వైరల్ ఫీవర్


2లో...

-ఇంటింటికి జ్వరాలే..
-పేదల చెంతకు చేరని ప్రభుత్వ వైద్యం
-పట్టణాలకు క్యూ కడుతున్న రోగులు
-ఆర్ఎంపీల ఆగడాలకు అడ్డుకట్ట పడేదెన్నడూ ..?
-డెంగీ కేసులు లేవంటున్న వైద్యశాఖ
-ఆందోళన చెందుతున్న ప్రజలు



## నేడు తెల్దారుపల్లికి పొంగులేటి

- 7న బండి సంజయ్ రాక



ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ఇటీవల హత్యకు గురైన తమ్మినేని కృష్ణయ్య కుటుంబసభ్యులను పరామర్శించటానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం తెల్దారుపల్లి గ్రామానికి రానున్నారు. అదలా ఉండగా ఈనెల 7న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తెల్దారుపల్లి గ్రామంలో పర్యటించనున్నట్లు సమాచారం. బండి సంజయ్ పర్యటనపై నేడో రేపో అధికారిక ప్రకటన విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## తెల్దారుపల్లికి సిపిఎం ప్రతినిధి బృందం

దుండగుల దాడిలో దెబ్బతిన్న ఇళ్ల సందర్శన..
పార్టీ నాయకులు, సానుభూతిపరుల ఇళ్లపై దాడికి ఖండన

ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లిని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధి బృందం శనివారం సందర్శించింది. విధ్వంసకారుల దాడిలో దెబ్బతిన్న పార్టీ సానుభూతిపరులు, నాయకుల ఇళ్లను బృందం సందర్శించింది. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించింది. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చూడాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేసింది. ఇందుకు తమ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా సహకరిస్తారని తెలిపింది.

2 లో..

## తుమ్మలతో కటీఫ్



- ఎమ్మెల్యే కందాళను కలిసిన కృష్ణయ్య తనయుడు

ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తమ్మినేని కృష్ణయ్య తనయుడు నవీన్ పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డిని కలిసినట్లు తెలుస్తోంది. ఆది నుండీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నమ్ముకొని ఉన్న కృష్ణయ్య కుటుంబం కృష్ణయ్య హత్య అనంతరం ఆలోచనలో పడింది. పార్టీలో కీలక నేతగా ఉన్న కృష్ణయ్యను హత్య చేసినా నిందితుల అరెస్టులో తుమ్మల నిస్సహాయతను గుర్తించిన ఆ కుటుంబం ఎట్టకేలకు కందాళను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా కృష్ణయ్య తనయుడు నవీన్ ఎమ్మెల్యేను కలిసి వారి సహాయం కోరారు. అందులో భాగంగా కృష్ణయ్య కుటుంబాన్ని వారి అనుచరవర్గాన్ని కంటికి రెప్పలా చూసుకుంటామని కందాళ నుండి వారికి స్పష్టమైన అభయం లభించినట్లు తెలుస్తోంది.

# గోదావరి ముంపు వాసుల కల నెరవేరేనా ..?

(మొదటి పేజీ తరువాయి..)

వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, అందరికి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో రేపు అనగా సోమవారం మిగిలిన బాధితులందరి వారి బ్యాంకు ఖాతాలలో జమ కానున్నట్లు స్థానిక తహసిల్దార్‌లు పత్రికా సమక్షంలో ప్రకటన చేశారు. అదేవిధంగా సీఎం పర్యటనలో ప్రధానంగా ప్రకటించిన హామీల్లో మరొకటైన లోతట్టు ప్రాంత ప్రజలందరికి ఎత్తైనా ప్రాంతాలలో నూతన గృహాలు నిర్మించి ఇస్తానని ప్రకటించారు. దీని కోసం రూ.1000కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై అనేక ఆరోపణలు రేకెత్తాయి. భద్రాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తానని, నేటికి అమలు చేయని ముఖ్యమంత్రి రూ.1000కోట్ల గృహాలు నిర్మిస్తాడా అని అనేక రాజకీయ వేత్తలు ఆరోపణలు కురిపించారు. ఈ ఆరోపణలకు చెక్ పెడుతూ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోనున్నట్లు తెలియవచ్చింది. ముంపు ప్రాంతాల్లో సర్వే నిర్వహించిన అధికారుల లెక్కల ప్రకారం 2016 నూతన గృహాలను నిర్మించనున్నట్లు, శనివారం జరిగిన క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఇట్టి సమాచారం తెలుసుకున్న ముంపు ప్రాంత కాలనీవాసుల్లో ఆనందబాష్పాలు వెల్లువిరిసాయి. తమకు ఈ ముంపు నుండి విముక్తి కల్పించాలని, మెరుగైన ప్యాకేజీ కల్పించాలని గత 18 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బూర్గంపహాడ్ మండల వాసులకు మరింత ధైర్యం చేకూరింది.

**-బూర్గంపహాడ్ మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరనుందా ..?**

భద్రాచలం గోదావరి ఒడ్డున నిర్మించిన కరకట్ట భద్రాద్రి పాలిట రక్షణ కవచంగా ఉందని, అదేవిధంగా భద్రాచలంకు అవతలి ప్రాంతం అయిన బూర్గంపహాడ్ మండలంలో కూడా కరకట్టను నిర్మించి ముంపు నుండి కాపాడాలని, అనేక సంవత్సరాలుగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఆందోళన చేపడుతూనే ఉన్నారు. ఇటీవల సంబవించిన గోదావరి ఉప్పెనతో సర్వం కోల్పోయిన ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ ప్రాంతంలో మేము నివసించే పరిస్థితి లేదని, పోలవరం పూర్తి అయితే బూర్గంపహాడ్ మండలం పూరిగా జలసమాధి అవుతుందని ఆందోళన చేస్తూ కనిపించిన ప్రతి రాజకీయ నాయకులకు వినతిపత్రాలు అందజేస్తూ మొక్కవోని దీక్షతో చిన్నపెద్ద తేడా లేకుండా మండల వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఇట్టి ఆందోళన రాజధాని వరకు పాకింది. దీనితో ముంపు ప్రాంతాలపై సీఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా శనివారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో అశ్వాపురం నుండి బూర్గంపహాడ్ వరకు కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ తీర్మానం చేశారు. గోదావరి వరదల వలన ఇక్కడ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను కళ్లారా చూసి చలించిన సీఎం కేసిఆర్ ముంపు నుండి ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కలిగించాలని దృఢ సంకల్పంతో ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పూర్తి స్థాయిలోముంపు నుండి ప్రజలకు విముక్తిని కల్పించే విధంగా కార్యాచరణ రూపుదిద్దుతున్నట్లు తెలుస్తుంది. సీఎం ముంపు ప్రాంతాలపై తీసుకునే నిర్ణయాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు టిఆర్ఎస్ పార్టీ వర్గాలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

# వణికిస్తున్న వైరల్ ఫివర్

**చర్ల, ప్రభాతవార్త :**

ఇటీవల వరుసగా నెలరోజులుగా కురిసిన వర్షాలతో పాటు వాతావరణంలో వచ్చిన మార్పులతో గ్రామీణ ప్రాంతాలలో దోమల ఉధృతి కారణంగా డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలతో మంచాలకే పరిమితం అవుతున్నారు. డెంగీ వైరల్ ఫివర్స్ జ్వరాలు వణికిస్తున్నా ఏమీ పట్టనట్లు వైద్యశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు గ్రామాలలో హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేశామని అధికారులకు నివేదికలు సమర్పించేందుకు ఫొటోలు తీసి పత్రికల ద్వారా కూడా ప్రచారం చేసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు సిబ్బంది పనిచేస్తే వ్యాధులు వ్యాప్తి ఇంత ఉధృతంగా ఉండేవి కాదని, రోగుల నుండి వస్తున్న విమర్శలు. ప్రభుత్వ వైద్యం సత్వరం అందకపోవడంతో ఇదే అదునుగా భావించిన ప్రయివేట్ వైద్యశాలలు డెంగీ విషజ్వరాల పేరిట వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అంటూ రోగుల నుండి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. డెంగీ కేసులు పెద్దగా లేవని వైద్యశాఖ చెప్తున్నా ప్రైవేటు వైద్యులు మాత్రం డెంగీ అని రోగులను భయబ్రాంతులను గురి చేస్తున్నారు. ఒక్కచర్ల పట్టణ కేంద్రంలో ప్రతి ఇంటిలో విషజ్వరాల భారిన పడి ప్రజలు అల్లాడుతున్నా .. వైద్యశాఖ కంటితుడుపు చర్యలు తీసుకుని వదిలేయడం విచారకరం ..

ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలోని ప్రజలు డెంగీ, విషజ్వరాలతో అల్లాడుతున్నారు. ఇంటింటికి జ్వరపీడితులు రోజురోజుకు అధికమవుతున్నారు. మండల కేంద్రంలోని పూజారిగూడెం, పాతచర్ల, అంబేద్కర్ నగర్ కాలనీ మెయిన్ సెంటర్‌తో పాటు గ్రామీణ ప్రాంతాలలో జ్వరపీడితులు అధికంగా ఉన్నారు. ఇంటిళ్ళపాదికి జ్వరాలు రావడంతో ఆందోళన చెందుతున్నారు. ఒక్క పాత చర్లలోని గడిచిన వారం వ్యవధిలో సుమారు రెండు వందల మంది వరకు మంచాలకే పరిమితం అయ్యారంటే వ్యాధి తీవ్రత ఏ మేరకు ఉందో అర్ధం అవుతుంది. ఇంత జరుగుతున్నా వైద్యశాఖ కంటితుడుపు చికిత్సలు చేసి పంపిస్తుండడంతో ప్రజలు ప్రాణభయంతో స్థానికంగా ఉన్నా ఆర్ఎంపీలను ఆశ్రయించడంతో వివిధ రకాల టెస్టుల పేరుతో పైసలు గుళ్ళ చేస్తున్నారు. ఒకటి .. రెండు రోజుల తమ దగ్గర ఉంచుకుని పట్టణంలోని తమకు అనుసంధానంగా ఉన్న వైద్యశాలకు సిఫార్సు చేస్తూ ప్రజల ప్రానాలతో చెలగాటం ఆడుకుంటున్నారు. రోగుల అవసరాలను ఆసరా చేసుకున్న ప్రైవేటు వైద్యులు తాము ఆడిందే ఆట అన్న రీతిలో టెస్టుల పేరిట దోచుకుంటున్నారు. ఇటీవల పాతచర్లకు చెందిన గార హరిప్రసాద్ డెంగీ వ్యాధి నిర్ధారణ అయ్యిందని అదికారికంగా వెళ్ళడించారు. ఇదే గ్రామానికి చెందిన పింగళి అనురాధ జ్వరంతో గురువారం మృతిచెందింది. ఈమె మృతికి గల కారణాలు వైద్యశాఖ ఆరా తీస్తున్నట్లు తెలిసింది. విశ్వరాజుల ఆనంద్ అనే యువకుడికి ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కుటుంసభ్యులు భద్రాచలం తరలించగా అక్కడి వైద్యులు సైతం సీరియస్‌గా ఉందని చెప్పడంతో హుటాహుటిన హైద్రాబాద్‌లోని యశోద హస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిసింది. డెంగీ వ్యాధి లేదని అంటున్న వైద్యశాఖ క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించకపోవడం విచారకరం. గార ప్రసాద్ అనే యువకుడికి డెంగీ నిర్ధారణ అవ్వడం ఆ ప్రాంతానికి చెందిన యువతి మృతిచెందడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

**-ఇంటింటికి జ్వరాలే ..**

చర్ల మండలంలోని పలు గ్రామాల ప్రజలు జ్వరాలతో వణికిపోతున్నారు. ఇంటికి ఒక్కరు లేక ఇద్దరు మంచానికే పరిమితం అవుతున్నారు. వైరల్ ఫివర్స్ అని వైద్యశాఖ కొట్టిపారేస్తున్నా ప్రైవేటు వైద్యులు మాత్రం డెంగీ టెస్టుల పేరిట ప్రజలను దోచుకుంటున్నారు.

**-శృతిమించిన ఆర్ఎంపీ ఆగడాలు**

మండలంలో గ్రామీణ వైద్యుల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి. వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టణాల్లోని వైద్యశాలలో కౌంపౌండర్‌గా కొన్ని రోజులు పనిచేసి గ్రామీణ ప్రాంతాలకు వచ్చి చేతిలో బ్యాగ్ తగిలించి వైద్యుడి అవతారం ఎత్తుతున్నారు. ఇజీ మనీ సంపాదించాలంటే ఇదో చక్కని వ్యాపారంగా ఈ ప్రాంతంలో మారింది.

**-వైద్యక్యాంపులు ఏర్పాటు చేయాలి**

గోదావరి వరదలను ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ధీటుగా ఎదుర్కొన్న అదికారులు అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖను అప్రమత్తం చేసినా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం వలన సీజనల్ వ్యాధులు ఉధృతి ఆందోళన కలిగించే అంశం ... జిల్లా కలెక్టర్ వైద్యశాఖ ఉన్నతాధికారులు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుని మారుమూల గ్రామాల్లో రోజురోజులు పెచ్చుమీరుతున్న గ్రామీణ వైద్యుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే రోగుల బలహీనతలు వీరి పాలిట వరంగా మరింత మారనుంది.

# ప్రధానాచార్యుడి నియంత పోకడ

**పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

"చెట్టు పేరు చెప్పి కాయను అమ్ముకునే వారు కొందరైతే... అసలు చెట్టే లేకపోయినా పలానా చెట్టు కాయలంటూ అమ్ముకునే వారు మరికొందరు ఉంటారు... అలాంటి కోవకు చెందిన వారే ఈ సంఘటనకు సంబంధించిన వారు..." తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వారు... ప్రభుత్వ కొలువులు చేస్తూ ప్రభుత్వమే బాగోలేదని అధికారులు చెప్పడం మరీ విడ్డూరంగా ఉంది... పాల్వంచలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో సన్నబియ్యం మాయమైన విషయం అందరికీ తెలిసిందే... అయితే ఈ సన్నబియ్యాన్ని మాయం చేస్తున్న అసలు సూత్రధారి ఆ కళాశాల ప్రిన్సిపాల్.? అంటు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ కళాశాలకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేసే కాంట్రాక్టర్ ఎవరు..? అసలు కాంట్రాక్టర్ లేకుండా బియ్యం, నిత్యావసరాలు ఎవరు సరఫరా చేస్తున్నారు.? కాంట్రాక్టర్ లేకుండానే ఇదంతా ఎలా జరుగుతోంది... అన్ని తానే చూసుకోవాల్సిన ప్రిన్సిపాల్ సారూ... ఇదంతా మీకు తెలియకుండా జరుగుతోందా... అంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. బియ్యం పాడైపోయాయని చెప్పి సిబ్బందికి పంపించామని చెప్పిన సంఘటనపై 'వార్తా' బృంధం పరిశీలించగా... బియ్యం నాణ్యత బాగున్నాయ్... అధికారులు చెప్పడం మాత్రం బియ్యం బాగోలేదంటున్నారు... కానీ గతంలో పనిచేసిన కలెక్టర్ ఎంవీ రెడ్డి హయాంలో ఒకసారి పాడైపోయిన బియ్యాన్ని ఆయన పరిశీలించి పాడైపోయిన బియ్యాన్ని అక్కడే గుంత తీయించి పూడ్చివేయించారు. కానీ ఈసారి మాత్రం బియ్యం పాడైపోయాయని చెప్తూ సిబ్బంది ఇంటికి రెండున్నర క్వింటాళ్ల సన్నబియ్యం పంపించడం వెనుక అసలు సూత్రధారులెవరో తేటతెల్లమైంది. కాంట్రాక్టర్‌నే బినామీగా చూపించి తతంగం నడిపించే వారు ఈ బియ్యాన్ని మాయం చేయడం ఒక లెక్కనా... అంటే అధికారులు పట్టుకున్నారు కాబట్టి బియ్యం విషయం బయటికి వచ్చింది.. కానీ ఇలా హాస్టల్ నుంచి ఇంకెంత విలువైన సామాగ్రి నల్లబజార్‌కు చేరిందో తెలియనే తెలియదు. అసలు గతంలో పనిచేసిన కాంట్రాక్టర్ ఎందుకు మానేశాడు... అతనే మానేశాడా... లేక ప్రిన్సిపాల్, సిబ్బంది పెట్టే వేదింపులే కారణమా అనే కోణంలో కూడా దర్యాప్తు జరిపితే ఈ బియ్యం చోరీ విషయం బట్టబయలవుతుంది. సిబ్బందిని అడిగితే మాత్రం పాడైపోయిన బియ్యాన్ని ప్రిన్సిపాల్ సారే మమ్మల్ని తీసుకెళ్లమని చెప్పారు... పండగ వస్తుంది... వండుకుంటామని మాకు రెండు మూడు కిలోల బియ్యం ఇచ్చారు అని చెప్తున్నారు... అసలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని పంచిపెట్టడానికి ప్రిన్సిపాల్‌కు ఎలాంటి అధికారం లేదు. కానీ తాను చెప్పినట్లు అధికారులు వింటున్నారు... తానే నియంత అన్నట్లు సదరు ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నాడని పలువురు చెప్తున్నారు. ఎవరికీ తెలియకుండా ప్రిన్సిపాల్ ప్రభుత్వ బియ్యాన్ని ఎలా పంచిపెడతాడు... అంటూ పలువురు చెప్తున్నారు. అధికారులు ఈ విషయాన్ని పెద్దది చేయకుండా, అసలు విచారణ అనేది లేకుండానే మూసేయాలని వారికి రూ.లక్షల్లో డబ్బులు ముట్టినట్లు తెలుస్తోంది.

**మందు, విందు కోసం పాత స్క్రాబ్, సిలిండర్లు మాయం :** పిల్లలకు కట్టెల పొయ్యిమీద కాకుండా గ్యాస్‌పైనే వంట చేసి వడ్డించాలనేది ప్రభుత్వం నిబంధన ఉంది. కానీ మొత్తం 19 సిలిండర్లు ఉండాలి. కానీ ఇప్పుడు 8 లేక 9 మాత్రమే ఉన్నాయి. మిగిలిన సిలిండర్లు ఎటెల్లిపోయాయని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**- బాగున్న బియ్యాన్ని బాగోలేదని చెప్తున్న ప్రిన్సిపాల్ :** ప్రభుత్వమే విద్యార్థులకు పాడైపోయిన బియ్యాన్ని సరఫరా చేస్తుందని ఇక్కడున్న ప్రిన్సిపాల్ చెప్పడం విడ్డూరంగా ఉంది. అసలు ప్రభుత్వమే పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుంటే పాడైపోయిన బియ్యాన్ని ఎలా సరఫరా చేస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**- జీసీసీ గోదాం అధికారి వివరణ :** పాడైపోయిన బియ్యం మాకు పంపిస్తే వాటి స్థానంలో మంచి బియ్యం ఇస్తాం. కానీ మాకు ఎవరూ బియ్యం బాగోలేదని పంపలేదు. గతంలో కూడా ఒకసారి పంపించాం. కానీ ఇప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. పాడైబోయిన బియ్యం గురించి మాకు ఎవరూ చెప్పలేదు. బియ్యం అలా బయటికి పంపించవద్దు. మేం పంపించిన బియ్యం బాగోలేకపోతే మాకు చెప్పాలి. కానీ ప్రిన్సిపాల్ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మేం మంచి బియ్యం పంపించామని చెప్పడం సరికాదు.

**- జీసీసీ అకౌంట్ సంజీవ్‌రాం వివరణ...**

గురుకులాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. వచ్చిన స్టాక్‌నే పంపిస్తాం. అవి బాగున్నాయా లేదా అని చూడం. వచ్చిన స్టాక్‌లో కొంచెం ఒకటి రెండు కిలోలు పాడైపోయి ఉంటాయి. పాడైపోయిన బియ్యం మాకు తిరిగి పంపిస్తే వాటి స్థానంలో మంచివి పంపిస్తాం. గతంలో కూడా ఇలానే బియ్యం బాగోలేదని పంపిస్తే వాటి స్థానంలో మంచి బియ్యం పంపించాం. కానీ ఈ సారి ఈ విషయం గురించి మాకు చెప్పలేదు.

**- చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ హుస్సేన్ వివరణ...**

ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేము. ఉన్నతాధికారులకు చెప్పాం. స్థానిక ఎస్సై వద్ద నుంచి వివరణ కూడా తీసుకున్నాం. బియ్యం ఎట్టి పరిస్థితుల్లో బయటికి పంపించవద్దు. నా విచారణ పూర్తి చేసి ఉన్నతాధికారులకు పంపించడమే నా పని. బినామీ కాంట్రాక్టర్ అనే విషయంపై కూడా విచారణ చేపట్టాం. ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తాం.

**- సివిల్ డీటీ వివరణ...**

బియ్యం మంచిగా లేవు. డస్ట్ ఎక్కువగా ఉంది. మేం కూడా వెళ్లి చూశాం. బియ్యం బాగా లేకపోతే హాస్టల్ వారే పంపించవచ్చు. వేరే బియ్యం పంపించమని కూడా అడగవచ్చు. కానీ వారు అలా పంపలేదు. ఒకసారి తిరిగి పంపిస్తే మేం మం చి బియ్యం ఇచ్చేవాళ్లం. రెండు మూడు క్వింటాళ్లే కదా తీసుకెళ్లాం ఏ. వందల క్వింటాళ్లు తీసుకెళ్తే చర్యలు వేరేలా ఉండేవి. పూర్తి విచారణ చేసి రెండు మూడు రోజుల్లో చర్యలు తీసుకుంటాం.

**- ఆర్‌సీవో వివరణ...**

రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించాం. హెడ్డాఫీస్‌కు రిపోర్టు చేశాం. హెడ్డాఫీస్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో మాకు తెలియదు. బియ్యంలోనే ఏమైనా రాళ్లు ఉంటే సిబ్బందితోశుభ్రం చేయించుకొని వండించాలి. శుభ్రం చేసే సమయంలో సిబ్బంది పక్కన తీసి పెట్టుకొని ఉంటారు. ఇలా బయటికి పంపించడం అనేది లేదు. ఎలాంటి అనుమతులు లేవు. అసలు ఎవరూ బయటికి పంపించవద్దు. బినామీ కాంట్రాక్టర్ అనే విషయంపై కూడా విచారణ జరిపిస్తాం.

# తెల్దారుపల్లికి సిపిఎం ప్రతినిధి బృందం..

బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని చెప్పింది. హత్యాఘటనతో సంబంధం లేని తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఇళ్లపై దాడులు చేయడాన్ని, మరోమారు హత్యోదంతాన్ని పార్టీ ఖండించింది.

## సిపిఎం సానుభూతిపరుల ఇళ్లపై దాడి సరికాదు : సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని, జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లిలో ఆగస్టు 15న చోటుచేసుకున హత్యోదంతంతో పాటు దాన్ని ఆసరా చేసుకుని ఆ ఘటనతో సంబంధం లేని వారి ఇళ్లపై కొందరు దాడులకు పాల్పడటాన్ని సిపిఎం ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు. దుండగుల దాడిలో ధ్వంసమైన పార్టీ నాయకుల ఇళ్లను శనివారం సందర్శించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ పార్టీ నాయకులు, సానుభూతిపరుల ఇళ్లను ధ్వంసం చేయడంతో పాటు అసత్య ఆరోపణలు చేసి కేసులో ఇరికించారని తెలిపారు. కుటుంబ సభ్యులను భయబ్రాంతులకు గురిచేశారని చెప్పారు. గ్రామంలో సిపిఎం బలంగా ఉన్నప్పటికీ సంయమనం పాటించాలని కార్యకర్తలకు హితబోధ చేశామన్నారు. తమవైపు నుంచి గ్రామంలో ఎటువంటి సంఘటన జరగకూడదని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించామన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా సహకరించాలని చెప్పామన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించేందుకు గ్రామానికి వచ్చామన్నారు. హత్యోదంతానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఘటన చోటుచేసుకున్న రోజు నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. హత్యా ఘటనను ఆసరా చేసుకుని తమ పార్టీని దెబ్బతీయాలని, తమ నాయకులు, కార్యకర్తల మనోధైర్యం దెబ్బతీయాలని తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొదలు, స్థానిక నాయకత్వంపైన తప్పుడు ఆరోపణలు చేసే చర్యలు సరికాదన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. విధ్వంసకారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పోలీసులకు సహకరించాల్సిందిగా పార్టీ కార్యకర్తలకు సూచించారు. గతంలో గ్రామం ఎంత ప్రశాంతంగా, ఐక్యంగా ఉందో దాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు.

... సంయమనం పాటిస్తే దుష్ప్రచారమా..?

దుండగుల విధ్వంసంలో దెబ్బతిన్న ఇళ్ల యజమానులు, కుటుంబ సభ్యులను కొన్ని రోజుల క్రితమే పరామర్శించాలని భావించామన్నారు. దీనిపై పోలీసు అనుమతి కోరామని, వారి సూచన మేరకు ఇప్పటి వరకు ఆగామన్నారు. అయినప్పటికీ కొందరు పనికట్టుకుని దుష్ప్రచారం చేశారన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను గ్రామంలోకి రాకుండా స్థానికులు అడ్డుకున్నట్లు తప్పుడు ప్రచారం సాగించారన్నారు. సిపిఎం ప్రతినిధి బృందానికి గ్రామస్థుల నుంచి నేడు లభించిన ఆహ్వానంతో అవన్నీ దుష్ప్రచారాలేనని తేటతెల్లమైందన్నారు. తెల్దారుపల్లి మొదటి నుంచి కమ్యూనిస్టు గ్రామమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తమ్మినేని సుబ్బయ్య నాయకత్వంలో స్థానికులు జమిందార్లకు వ్యతిరేకంగా పోరు సల్పిన విషయాన్ని గుర్తుచేశారు. సిపిఎం కృషి ఫలితంగానే గ్రామస్తులు సంఘటితంగా ఉండి ఎర్రజెండా నీడన గ్రామాభివృద్ధి సాధించుకున్నట్లు చెప్పారు. బాధితులను పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, గ్రామ సర్పంచ్ సిద్ధినేని కోటయ్య, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని సమీపం వద్ద ఓ లారీ దగ్ధమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. లారీ యూనియన్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం ...లారీ యూనియన్ ఆఫీస్ వద్ద గత మూడు రోజులుగా లోడింగ్ కోసం వైటింగ్‌లో ఉన్న లారీ శనివారం లోడింగ్ అనుమతి లభించింది. ఈ సమయంలో లారీని సింగరేణి లారీ యూనియన్ ఆఫీస్ నుంచి



సుమారు 100 మీటర్లు దూరం వెళ్లగానే లారీలో షార్ట్ సర్క్యూట్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంజన్ పూర్తిగా దగ్ధమైంది. లారీ యూనియన్ నాయకులు, మరియు తోటి డ్రైవర్లు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. లారీ డ్రైవర్ స్వల్ప గాయాలై బయటపడ్డాడు. వెంగళరావునగర్‌కు చెందిన ఎండి.గౌష్ లారీగా గుర్తించారు. సుమారు రూ. 10 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు యూనియన్ నాయకులు తెలియజేశారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ



*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*
డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుకు సంబంధించి కామేపల్లి మండలం ముచ్చర్లలో ధరఖాస్తులను సేకరించారు.ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ జి.కృష్ణ మాట్లాడుతూ....నిరుపేదలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఇండ్లను కేటాయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మౌనిక,పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఊటుకూరులో అన్నదానం

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ఊట్కూరు నెహ్రూ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ శనివారం తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

## గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*
ప్రతి గణేష్ మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కోరారు. మైక్ పర్మిషన్‌ను తప్పకుండా తీసుకోవాలని కోరారు.కామేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం మండల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక



సమావేశం నిర్వహించి పాటించాల్సిన నియమ నిబంధనలు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గణేష్ మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.నిమజ్జనం రోజు వాహన డ్రైవర్లు మత్తు పదార్ధాలు సేవించ వద్దని కోరారు.ఆ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి మండపం వద్ద రాత్రి సమయంలో నిర్వాహకులు విధిగా ఉండాలన్నారు.10గంటల తర్వాత మైక్‌లను ఆప్ చేయాలని కోరారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యలకు నిర్వాహకులతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్నారు.ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ జె.రవి, పోలీస్ కానిస్టేబుల్‌లు జి.సీతారాములు, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెదెపా నేత దగ్గుల మృతి

*తల్లాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*
మండలంలో టిడిపి ఆవిర్భావంలో పార్టీయే ధ్యేయంగా ఆ పార్టీ అనుబంధ విభాగంలో క్రియాశీలకంగా పనిచేసిన దగ్గుల నరసింహారెడ్డి (48) శనివారం తల్లాడలో మృతి చెందారు. గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. సీనినటుడు నందమూరి బాలకృష్ణ, ఎన్‌టిఆర్ అభిమాన సంఘ జాతీయ అధ్యక్షులు సాయిబాబాతో



సత్సంబందాలు కలిగిన నరసింహారెడ్డి తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు నాడు విద్యార్ది విభాగం నుండి ఆనాడు అధ్యక్షుడిగా పనిచేసారు. నరసింహారెడ్డికి బార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు

**పలువురి నివాళి:** నరసింహారెడ్డి మరణవార్త తెలియగానే నాయకులు దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి,దగ్గుల కాంతారెడ్డి, దగ్గుల కరుణాకర్‌రెడ్డి, దగ్గుల భద్రారెడ్డి, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు,కాసర్ల సురేందర్‌రెడ్డి, మునుకూరి అప్పిరెడ్డి తదితరులు నివాళులర్పించారు

## అనారోగ్యంతో రాములు మృతి



*రఘునాథపాలెం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*
రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామంలో శనివారం అనారోగ్యంతో సిపిఐ నాయకులు కిన్నెర రాములు(74) మృతిచెందారు. ఆయన స్వగృహంలో ఉంచిన మృతదేహాన్ని జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి రాములు చేసిన కృషి, ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. మండల సిపిఐ కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, గ్రామశాఖ కార్యదర్శి రావెళ్ల సురేష్, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, నాయకులు శివరామకృష్ణ, రావెళ్ల వాసు, గరిడి రాంబాబు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## ఆసరా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ.

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలు, స్మార్ట్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. స్థానిక పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ లకావత్ సునీత,ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ,వార్డు మెంబర్‌లు నల్లమోతు వెంకటనర్సయ్య,పుచ్చకాయల దేవి, పంచాయితీ సెక్రటరీ భూక్యా వెంకటేష్ లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో నల్లమోతు రవి, లకావత్ మంగీలాల్, నల్లమోతు పెద్దబుచ్చయ్య,జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మిరపనారుపై గడ్డి మందు పిచికారి చేసిన దుండగులు



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన పసలాది వెంకన్న మిరపనారుపై గడ్డి మందు పిచికారి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పసాలాది వెంకన్న ఎదుగుదలను జీర్ణించుకోలేక కొందరు దుండగులు మిరపనారుపై గడ్డి మందు పిచికారి చేయడం , అది ఎదగక పోవడంతో గమనించిన వెంకన్న మనోవేదనకు గురికావడంతో స్ధానికుల ద్వారా తెలుసుకున్న వెంకన్న సాగుచేసిన మిర్చి తోటను శనివారం పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మలీదు నాగేశ్వరరావు, బండెల వెంకయ్య, ఆర్ శివలింగం, సిపై పుల్లయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటరెడ్డి, కె సుబ్బారావు, ఆరెంపల వెంకన్న, మోటపోతుల శ్రీను, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, తండ అంజయ్య, పసలాది వీరన్న, అనూష పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న డంపర్లు సీజ్



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*
ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న 5 డంపర్లను మైనింగ్ అధికారులు శనివారం సీజ్ చేశారు. తిరుమలాయపాలెం నుండి ఏలాంటి పర్మిషన్ లేకుండా సూర్యపేటకు నేషనల్ హైవే రోడ్డుకు మట్టిని తరలిస్తుండగా మైనింగ్ ఇన్సిపెక్టర్ రాజారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ 5డంపర్లను సీజ్ చేసి స్దానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పలు గ్రామాల్లో అక్రమంగా మట్టిని తరలించి మట్టి దందాకు దిగుతున్నారు. రాత్రి వేళల్లో ప్రభుత్వ భూములను వదలకుండా మట్టిని తరలిస్తున్నారు. అధికారులు మాట్లాడుతూ....ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగామట్టిని తరలిసేనత కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పనులకైనా పర్మిషన్ తీసుకోవాలని వారు వివరించారు. నోట్ పోటో కలదు

## రైలు కిందపడి వృద్ధుని ఆత్మహత్య

*మధిర, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*
సుమారు (60) సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వృద్దుడు గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన శనివారం తెల్లవారుజామున మధిర జీఆర్పీ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. కేసుకు సంబంధించి మధిర జీఆర్పీ హెడ్ కానిస్టే



బుల్ ఎస్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....శనివారం తెల్లవారుజామున అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి (60) తొండల గోపవరం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ల మధ్య పెగళ్ళపాడు గ్రామ సమీపంలో ఆప్ లైన్ కెఎం. నెం. 542/1160 వద్ద గుర్తు తెలియని రైలు బండి కిందపడి ఆత్మహత్య చేసుకొని మరణించినాడు. అతని వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకొని సంఘటన స్దలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని ఉదయానేనన శవ పంచనామా నిమిత్తం మధిర సీహెచ్‌సికి తరలించినట్లు హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మృతునికి సంబంధించి నా వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే కింద పోన్ నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్లు 9963641484, 9010226679ను సంప్రదించాలి.




## పోలీసుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం విజయవంతం

**-వలస గొత్తికోయ గ్రామంలో ప్రజలకు వైద్యపరీక్షలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామం మానెగట్టు వలస గొత్తికోయ గ్రామంలో దుమ్ముగూడెం పోలీసులు, వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, మనెగట్ట గ్రామప్రజలతో మాట్లాడుతూ .. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా .. పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవికుమార్, కేశవ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.బాలాజీనాయక్, పర్ణశాల వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఐటిడిఏలోని ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రును టిఎస్‌యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం పరిశీలించిన పీవో సమస్యల పరిష్కార దిశగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ .. వివిధ కేడర్లలో జరిగిన డిప్యూటేషన్ ఉత్తర్వులలో అసంబద్ధతలను వారి దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగిందని, సానుకూలంగా స్పందించిన పీవో సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని అన్నారు. ప్రతి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నియామకానికి చర్యలు తీసుకుంటామని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏసీ హెచ్‌ఎం ఉత్తర్వులలో జరిగిన అవకతవకలను సరి చేస్తామన్నారు. ఖమ్మం జిల్లా కన్వర్టెడ్ పాఠశాలలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధాయయుల ఏజెన్సీ అలవెన్‌సలు చెలించుటకు హామీ ఇచ్చారు. ఏహెచ్‌ఎస్ ప్రాంగణంలో ఏపీఎస్ పాఠశాలల విద్యార్థులకు కూడా అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సీఆర్‌టీ మే నెల వేతనం చెల్లించుటకు హామీ ఇచ్చారు. రెన్యువల్ కాని 36 మంది సీఆర్‌టీల పునర్ నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషా చేస్తామన్నారు. ఐటీడీఏ సబ్ ప్లాన్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ గిరిజన విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థులకు ఇంగ్లీష్ భాష అర్థమయ్యేరీతిలో ప్రత్యేక ప్రణాళిక

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*

ఆశ్రమ పాఠశాలలను ఆంగ్ల పాఠశాలలుగా అనువందించినందున చదువుకు సంబంధించిన ప్రావీణ్యం గల చిత్రాలను స్మార్ట్ టీవీల ద్వారా ప్రతీది పిల్లలకు చూపించాలని, అవసరమైతే ఆహ్లాదకరమైన చదువుకు సంబంధించి కార్టూన్లు వాటికి సంబంధించిన చిత్రాలు చూపించడమే గాక ప్రతి పాఠశాలలో లైబ్రరీ బుక్స్ అందుబాటులో ఉండాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత రిసోర్స్ పర్సన్‌లకు ఆదేశించారు. శనివారం నాడు తన ఛాంబర్‌లో ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్, బయాలజీ సంబంధించిన రిసోర్స్ పర్సన్‌లతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇంగ్లీషు సంబంధించిన క్లాసులు తప్పనిసరిగా నిర్వహించాలని, త్వరలో సబ్జెక్టులకు సంబంధించిన టీచర్లకు శిక్షణ ఏర్పాటు చేస్తామని, అలాగే ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్‌కు సంబంధించిన క్లబ్ తొందరగా ప్రారంభిస్తామని, అలాగే డిక్షనరీకి సంబంధించిన నిఘంటువులు సరఫరా చేస్తామని, ప్రస్తుతం పాఠశాలకు సరఫరా చేసిన టీవీల ద్వారా పిల్లలకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించవచ్చని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలకు సాధన బుక్స్ సరఫరా చేయడం జరిగిందని, వాటిపై సంబంధిత రిసోర్స్ పర్సన్లు ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో జరిగే ప్రతి అంశం



సంబంధిత ప్రధానోపాధ్యాయుడు చూసుకోవాలని, ఏమైనా తేడా వస్తే హెచ్‌ఎం బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక గ్రాంట్ కింద రూ.15వేల విడుదల చేయడం జరిగిందని, వాటిని పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌లకు వినియోగించే విధంగా సంబంధిత రిసోర్స్ పర్సన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే ఏటిడీఓ పరిధిలోని పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేస్తామని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్‌కు ఆదేశించారు. టీవీలు సరఫరా చేసిన 20 ఇన్‌స్టిట్యూషన్లలో వీడియో ద్వారా సైన్సరకి సంబంధించిన సబ్జెక్టులో పిల్లలకు చూపించాలని, అలాగే ఐదు, ఆరు తరగతుల పిల్లఉ మొదలుకొని 8,9 తరగతుల పిల్లల చేత హోంవర్క్ చేయించాలని, ప్రతిదీ రిజిస్టర్లు నిర్వహించేలా చూడాలని, ఒక వారం రోజుల్లో హెచ్‌ఎంకు, టీచర్లకు, సిఆర్టిలకు, జిపి పాఠశాలలకు ఎనిమిదో తేదీలోగా డైరీలు సరఫరా చేస్తామని, ప్రతి ఒక్కరూ వారు చేసే పనులు ప్రతిరోజు సెప్టెంబర్ 15 నుండి డైరీలో పొందపరచాలని అన్నారు. ఏటీడీవో పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిల్లలకు స్టడీకి సంబంధించిన అనుభవజ్ఞులైన లెక్చరర్లచే శిక్షణ ఇప్పిస్తామని, అలాగే ప్రతి పాఠశాలకు ప్రపంచానికి సంబంధిచిన గ్లోబ్, చిత్రపటాలు, అట్లాస్‌కు సంబంధించిన మ్యాపులు, హైస్కూల్ లేవెల్లో సరఫరా చేస్తామని, ప్రతి స్కూల్‌కి పజిల్స్‌కి సంబంధించిన బుక్కులు పంపిణీ చేస్తామని అన్నారు. ముఖ్యంగా బాలికల పాఠశాలలకు బయట వారు రాకుండా చూసే బాధ్యత సంబంధిత హెచ్‌ఎం పై ఉందని, తప్పనిసరిగా వాచ్మెన్ అందుబాటులో ఉండాలని, త్వరలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు పని చేస్తున్న మహిళ టీచర్లకు ఆడపిల్లల భద్రత గురించి ప్రత్యేక శిక్షణ పెడతామని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, ఆడపిల్లల పాఠశాలలకు గాని, హాస్టల్ గాని, మగ టీచర్లు వెళ్ళకూడదు అని అందుకు సంబంధిత హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలకు విడుదల చేసిన గ్రాంటు సక్రమంగా వినియోగించేలా చూడాలని, పిల్లల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి, ఖమ్మం డిటిడిఓ కృష్ణ నాయక్, ఏసిఎంఓ రమణయ్య, జిసిడివో అలివేలు మండతాయారు. ఖమ్మం ఎసిఎంఓ రాములు, సంబంధిత సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## డెమో ద్వారా అతిధి ఉపాధ్యాయుల ఎంపిక

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*

మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈఎంఆర్‌ఎస్ పాఠశాలల్లో పనిచేయుటకు గెస్ట్ టీచర్లను డెమో ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఐటిడీఏ ఏపీలో ఇన్చార్జి ఆర్‌సీఓ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం మరియు శనివారం నాడు భద్రాచలంలోని ఈఎంఆర్‌ఎస్ పాఠశాలలో టీజీటీ, పిజీటీలకు డెమో ద్వారా సెలక్షన్ చేయడం జరిగిందని, మొత్తం ఆరు సబ్జెక్టులక టీజీటీ, పీజీటీ పోస్టులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 75 ఖాళీగా ఉన్నవని, ఈ పోస్టులకు 209 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వీరిని డెమో ద్వారా ఎంపిక చేసి, మెరిట్ ఆధారంగా పోస్టులు ఇవ్వడం జరుగుతుందని, మొత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 పాఠశాలకు ఈ అధ్యాపకులను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని ఈఎంఆర్‌ఎస్ పాఠశాలల ప్రిన్సిపాల్లా సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఒక్కరిని క్లాస్ రూంలో డెమో ద్వారా పరీక్షించడం జరిగిందని ఆయన అన్నారు. టీజీటీలు 149 మంది డెమోకు హాజరయ్యారని వారి యొక్క సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాతనే వారిని డెమోకు అవకాశం ఇవ్వడం జరిగిందని, త్వరలో మెరిట్ ఆధారంగా వారికి పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్‌ఎస్ భద్రాచలం ప్రిన్సిపాల్స్ శకుంతల, మణుగూరు స్వప్న కుమారి, కొత్తగూడెం అరుణశ్రీ, సుదిమల్ల అరుణకుమారి, సింగరేణి మోడలన స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛగురుకులం కార్యక్రమాన్ని సంబంధిత ప్రిన్సిపాల్‌లు విజయవంతం చేయాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నడపబడుతున్న గురుకులం కళాశాల, పాఠశాలల్లో ఈ నెల ఐదు నుండి 11వ తేదీ వరకు స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని సంబంధిత ప్రిన్సిపాల్‌లు పాల్గొనా విజయవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం నాడు తన చాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం కళాశాల ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ సోమవారం నుండి ప్రతి కళాశాల, పాఠశాలల్లో స్వచ్ఛ కార్యక్రమాలు అనగా



పాఠశాలల్లోని డార్మెట్రోలు, పరిసరాలు, డైనింగ్ హాల్స్, తరగతి గదులు, కరెంటు సంబంధించిన పనులు, వంటగది, పిల్లలు చదువుకునే డ్రాయింగ్ రూమ్స్, అన్ని 11వ తారీకు వరకు రోజుకు ఒక పని పిల్లల చేత, వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొనేలా చేస్తూ, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే పాఠశాలల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే, చిన్నపాటి మరమ్మత్తులు ఉంటే చేయించుకోవాలని ఆయన అన్నారు. సంబంధించిన ప్రిన్సిపాల్‌లు మాత్రం ఈ యొక్క కార్యక్రమం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంతకుముందు స్వచ్ఛ గురుకులం సంబంధించిన వాల్‌పోస్టర్లను ఐటిడిఏ పీవో చేత తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ దేవదాస్, మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ భద్రత అవగాహనపై ర్యాలీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలలో ట్రాఫిక్ భద్రత సంబంధించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైద్రాబాద్ ఆదేశాల మేరకు బార్ అసోసియేషన్ సభ్యులు, ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్స్, కోర్టు సిబ్బంది వీరిలో బార్ ప్రెసిడెంట్ ఆర్.జయరాజు, పట్టణ సీ.ఐ పీ.నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై పీవీఎన్ రావు, న్యాయవాదులు లీగల్ ఎయిడ్ లాయర్ ఎం.వీ. విద్యాసాగర్, పాండాల వెంకటేశ్వర్లు, తిరమలరావు, జ్యుడిషల్ సిబ్బంది పాల్గొన్నారు.



# డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రాంబాబు పర్యటన



**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** డీఎం అండ్ హెచ్‌వో డా॥ రాంబాబు మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. నారాయణపురం గ్రామంలో జరుగుతున్న కోవిడ్ వ్యాక్సినేషన్ సెంటర్‌ను సందర్శించారు. ప్రీకాషన్ డోస్ ఆవశ్యకత గురించి సర్పంచ్, ఆశాలకు, అంగన్వాడీ, వార్డు మెంబర్,ప్రజలకు అవగాహన కల్పించారు. మోటమర్రి గ్రామంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపులో డా॥ గోపి పల్లె దవాఖానా జ్వరపీడితాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశాలందరికి ఇంటింటికి తిరిగి జ్వరపీడితలు, సర్వే చేసూనత డీవాటరింగ్ చేయాలని ఆదేశించారు. హెల్త్ క్యాంప్ లో చిరువ్యాదులు 84మంది జ్వరపీడితా (03) సీరంశ్యాంపిల్స్ (రక్తం) 41వేయడం జరిగింది. డా॥ రాంబాబు, డా॥ మోత్స, డా॥ శ్రీకాంత్, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీవోలతో కలిసి ఇంటింటికి తిరిగి లార్వా గుర్తించారు. అనంతరం పారిశుద్ధ్యం మెరుగుపరచాలని సెక్రటరికి సూచనలు చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా డెంగ్యూ పాజిటీవ్ వైద్యం గురించి డాక్టక్ష గోపి సూచన చేశారు. గర్భిణీ స్త్రీల వివరాలు అడిగి తెలుసుకుని పీహెచ్‌సీకి డెలివరీ రావలని రక్త హీనత వారకి గ్లూకోజ్ పెట్టించుకోవాలని సూచన చేశాఉ. డా॥గోపి 2రోజులు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ రెండు రోజులు డీవాటరింగ్ ప్రీ సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥ శ్రీకాంత్, డా॥ గోపి, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీవో, హెల్త్ సూపర్‌వైజర్, సెక్రటరీ, ఎఎన్ఎం, ఆశాలు, అంగన్వీడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మోటారు వాహన నిబంధనలు పాటించాలి

**మధిర, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మధిర పట్టనంలో ట్రాఫిక్ నియమ నిబందనలపై ప్రజలకు అవగాహన కల్పించటానికి భారీ ర్యాలీ, అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మధిర జూనియర్ సీవిల్ జడ్జీ ధీరజ్‌కుమార్ మాట్లాడుతూ.... ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపరాదనిఅన్నారు. అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా ఏదైనా ప్రమాదం జరిగితే నష్టపరిహారం వసూలు చేయడం జరుగుతుందని మోటార్ వాహనాల చట్టంపై సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్సై నరేష్, సుశీల కాలేజీ విద్యార్థినీ




విద్యార్థులతో పాటు బార్ అద్యక్షులు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్దన్‌రావు, టీ వెంకట్రావు, కె జ్ఞానేష్, రమేష్, జింకల, గంధం శ్రీనివాస్, పుట్టా శ్రీనివాస్, నెల్లూరు రవి, కె విజయ్‌కుమార్, మేడిపల్లి సతీ, కోర్టు సిబ్బంది సత్యనారాయణ, వెంకన్న, సుజాత, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లతో భరోసా



**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో సామాజిక ఆసరా పించన్లు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, గ్రామ సర్పంచ్ షేక్ బిజాన్ బీ తోకలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటాలు పట్టుకుని ఆనందంతో పెన్షన్ దారులు కమల్‌రాజుతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం అదే గ్రామంలో ఉత్తమ ఉపాద్యాయులుగా అవారునడ అందుకుననన చలపతినిచైర్మన్ రైతు వేదికలో సన్మానించారు. అనంతరం లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ....57ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సామాజిక ఆసరా పెన్షన్ అందజేస్తుందని,కన్న తల్లిదండ్రులు బరువైన ఈ రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కన్న తల్లిదంనరడుల మాదిరి వారికి ఏకష్టం లేకుండా ఉండాలని పెన్సన్ రూపంలో వారికి భరోసా కల్పిస్తున్నారని, వితంతువులకు అన్నయ్య వారికి చేదోడువాదోడుగా ఉండేందుకు వారికి పెన్షన్ రూపంలో వెన్నంటి ఉంటున్నారని, వృద్ధులు, వికలాంగులకు నేనున్నానంటూ వారికి భరోసానిస్తూ వారికి నెల నెల పెన్షన్ అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చందద్రేఖర్‌రావు అని అత్యదికంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేననిఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ షేక్ జాన్సీ, మండల తెరాస అద్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, మాజీ అద్యక్షులు బంధం శ్రీనివాసరావు, ఉన్న ప్రజా ప్రతినిధులు వివిద గ్రామ శాఖ అద్యక్షులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేస్ నిమజ్జనం చేసుకోవాలి : సీఐ సురేష్

**చింతకాని, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలలో శాంతి భద్రతలకు విఘ్నాతం కలిగిస్తే చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తాటికొండ సురేస్ తెలిపారు. చింతకాని స్టేషన్‌లో మండలలో ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేస్ ఉత్సవ కమిటీ వారికి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గణేష్ నిమజ్ఞన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని, దానికి అనుగుణంగా ఉత్సవ కమిటీ వారు తగిన ఏర్పాటు చేసుకోవాలన్నారు. విగ్రహాల దగ్గర ఎటువంటి అల్లర్లకు, ఘర్షణలకు తావు లేకఉండా చూసుకోవాలని ఏది జరిగిన పూర్తి బాధ్యత గణేష్ విగ్రహా ఉత్సవ కమిటీ వారిదేనని ఆయనఅన్నారు. సొంత స్థలాలల్లో గణేస్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి



స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెనని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం ఆ శాఖ నుండి అనుమతులు తీసుకోవాల న్నారు. గ్రామాలలో ప్రధాన కూడళ్ళ వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటే పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. విగ్రహాల దగ్గర సౌండ్ మైకులను ఏర్పాటు చేసుకోవడానికి తప్పనిసరిగా పోలీసు వారు అనుమతులు తీసుకోవాలని, డీజే సౌండ్ సిస్టంలకు అనుమతి లేదని ఆయన అన్నారు. గణేష్ ఉత్సవాలలో పూర్తి అయ్యే వరకు కేవలం దేవుడు పాటలే పెట్టుకోవాలని, ఎటువంటి రాజకీయానికి సంబంధించినపాటలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ కావడం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ముందస్తుగానే పోలీసు వారికి తగు సమాచారం అందించాలన్నారు. ఇట్టి నిబందనలను ఎవ్వరు ఉల్లంఘించిన అట్టి వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడవో తెల్లూరి శ్రీనివాసరావు, ఎస్సై పొదిల వెంకన్న, ఈవోఆర్డీ మల్లెల రవీంద్రప్రసాద్, ఆయా శాఖల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగు సీపీఐ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, 4వ తేదీన హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు తరలిరావాలని సీపీఐ నాయకులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం విలేకరుల సమావేవం సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు కలిసి ఏర్పాటు చేశారు. ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లో బహిరంగ సభతో ప్రారంభమౌతాయని 5,6,7వ తేదీల్లో ప్రతినిదులు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలకు జాతీయ కార్యదర్శి డి రాజా, డా॥ కె నారాయణ, అతుల్‌కుమార్, అంజన్, సూరవరం సుధాకర్‌రెడ్డి, చాడ వెంకటరెడ్డి, ఈ మహాసభల్లో పాల్గొంటారనితెలిపారు.




## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ తెలిపారు. ఎంపీసీలో 470మార్కులు,వి నిఖిల్ 466, నీలిమ 465, సుమాంజలి 464, సాయి సిదార్ద 461మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను ఎస్‌కె షాహీన్ 431, శ్రీవిద్య 426, హేమలత 421, మహిత 420మార్కులు సాధించారు. హెచ్ఈసిలో 500ల మార్కులకు గాను ఝూన్సీ 446 వంటి అత్యుత్తమ మార్కులు సాదించారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తమ కళాశాల విద్యార్థుఉల ఈ మార్కులు సాధించటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది తమ సంతోషాన్ని వ్యక్తంచేశాఉ. కళాశాలలో అనుభవజ్ఞులైన అద్యాపక బృందం ఉందని, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌లు ఇంకా జరుగుతున్నందున 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

## కలకోటలో ఆసరా పెన్షన్ కార్డులు పంపిణీ

**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** అర్హులైన లబ్దిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను సర్పంచ్ యంగల దయామణి, కలకోట కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు చేయూతనిస్తూ ఆసరా పెన్షన్లు ఆత్మ గౌరవంగా బ్రతకవచ్చని ఒకరి మీద ఆధారపడకుండా కనీస అవసరాలు తీర్చుకోవడానికి తోడ్పాటునందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చావా హరిత, ఎంపీటీసీ మార్తమ్మ, సెక్రటరీ లక్ష్మీ అర్హులైన లబ్దిదారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఆళ్ళపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంను సర్పంచ్ మర్రి తిరుపతిరావు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన కార్మిక వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని,వారికి ప్రభుత్వం వేతనాలు ఇచ్చి పిల్లలకు సరైన భోజనం ఇవ్వాలని కోరారు. పంచాయితీ కార్యాలయంలో నూతనంగా వచ్చిన పించన్ దారులకు కార్డులు అంజదేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రవి, ఉపాద్యాయులు, అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సేన్‌బీ, గౌరమ్మ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణమాసంపై తల్లులకు అవగాహన సదస్సు

**బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** సమతుల్య ఆహారం ఆకుకూరల ప్రాధాన్యత గురించి పిల్లల సంరక్షణ పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యతలు గురించి మండల ప్రజా పరిషత్ అద్యక్షురాలు కంకణాల సౌభాగ్యం అవగాహన నిర్వహించారు. కలకోట పంచాయితీలో శనివారం అంగన్వాడీ 1సెంటర్‌లో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీ స్త్రీలు ,తల్లులు, వికలాంగ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తల్లిపాలు శ్రేష్టమైనవని తల్లిపాలలోనే పోషక విలువలు ఉంటాయని పిల్లలకు సమతుల్యత గల ఆహారంను అందించడం ద్వారా బలంగా, దృడంగా ఉంటారని,మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని సీడీపీవో శాంతి శారద అన్నారు. సీజనల్‌గా సంక్రమించే వ్యాధులు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని హ్యాండ్ వాస్ తదితర అలవాట్లను నేర్పించాలని,గ్రామ పల్లె దవాఖాన డాక్టర్ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ యంగల దయామణి మాట్లాడుతూ....చైల్డ్‌వెల్ఫేర్ అధికారులు చెప్పిన సలహాలు, సూచనలు పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సర్పంచ్ యంగల దయామణి, సీడీపీవో శాంతి శారద, ఏసీడీపీవో కమలప్రియ, సూపర్‌వైజర్ రమాదేవి, సెక్రటరీ బి లక్ష్మీ, పల్లె దవాఖాన డాక్టర్, అంగన్వాడీలు ప్రసాద్‌బాయి, నర్సమ్మ, యాకూబీ, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.




## నేడు గణేష్ మంటపాలకు పూజాసామాగ్రి పంపిణీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త: వినాయక మంటపాలకు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భజనమందిర్ సమీపంలో ఉన్న వివేకానంద విద్యాలయంలో హోమానికి సంబంధించిన ఆవునెయ్యి, హోమచూర్ణం, ఇతర సామాగ్రిని వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేయనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దారా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వాహకులు పాల్గొని హోమసామాగ్రిని అందుకోవాలని కోరారు.

## మునుగోడు ఉప ఎన్నిక నాలుగు గ్రామాలకు ఇంచార్జిగా కామేష్

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికకు చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, నేలపట్ల, కుంట్లగూడెం, జైకేసరం నాలుగు గ్రామాలకు బీఎస్పీ కమిటీల ఇంచార్జిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌ను రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్ నియమించారు. తనకు కేటాయించిన నాలుగు గ్రామాల్లో పర్యటించి జనాభాలో 90 శాతానికి పైన ఉన్న బహుజనులను చైతన్యపర్చి అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మునుగోడులో బహుజన్ సమాజ్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## ముఖ్య అటవీ సంరక్షణ అధికారిగా భీమా

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



భద్రాద్రి జోనల్ అటవీ అధికారిగా డి. భీమా శనివారం వరంగల్ హెడ్డాఫీస్‌లో బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ ఐదు జిల్లాలకు అటవీశాఖకు సంబంధించిన కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు భీమా విధులను నిర్వహిస్తున్నారు. భద్రాద్రి జోన్‌కి అటవీ ముఖ్య అధికారిగా నియమితులైన భీమాను వివిధ జిల్లాల అటవీశాఖ అధికారులు, టీఎస్‌జీవోస్ ఫారెస్టు ఫోరం, సెంట్రల్, సర్కిల్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదానం ఎంతో పవిత్రమైంది

పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త: అన్నదానం ఎంతో పవిత్రమైందని, అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పాత పాల్వంచలోని వనమా బజార్‌లో స్నేహయూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, బట్టల భద్రయ్య, వనమా సత్యనారాయణ, పట్నంశెట్టి వినయ్, కమిటీ సభ్యులు పసుపులేటి సంతోష్‌కుమార్, భోగవల్లి నరేందర్, అక్కల వినీత్ కుమార్, యాటా కోదండ, మద్దోజు రవికుమార్ పుష్పాల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లు

**- ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా**

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డులో మండలంలోని 31 పంచాయతీల్లో నూతనంగా మంజూరైన సుమారు వెయ్యి ఆసరా పింఛన్లను స్వయంగా తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఎంపీడీవో రామారావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అంకుబాబు, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్‌పాషా, కూచిపూడి జగన్, వజ్జా రాజు, ఎంపీటీసీలు కొల్లు పద్మ, స్వాతి, మూర్తి, బాబురావు, గోవిందు, జక్కుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## 20 మందికి కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



కల్యాణలక్ష్మీ పథకం ఆడపిల్లలకు ఒక వరం అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో మంజూరైన 20 మంది లబ్దిదారులకు శనివారం ఆయన చేతుల మీదుగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎంపీపీ భూక్యా సోనా, జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రామారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో వలీపాషాకు శ్రద్ధాంజలి

పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



కేటీపీఎస్ 5వ దశలో జరిగిన అనుకోని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆర్టీజన్ ఉద్యోగి షేక్ వలీపాషా సంతాపసభను శనివారం నిర్వహించారు. కేటీపీఎస్ సీఈ రవీందర్‌కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంజనీర్లు, కార్మికులు ఎంతో జాగురుకతతో విధులు నిర్వహించాలని, రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని అన్నారు. కేటీపీఎస్ 5,6 దశల ఎస్ఈలు సంజీవయ్య, మోక్షవీర్, వరప్రసాద్, అనీల్‌కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి 75 మంది ప్రతినిధులు

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



ఆదివారం శంషాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగే సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, జిల్లా నుంచి 75 మంది ప్రతినిధులు పాల్గొంటున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభల ప్రారంభం సందర్భంగా తొలిరోజు శంషాబాద్ ఇన్నాంట్ జీసెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి శంషాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వరకు ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ బహిరంగ సభకు జిల్లా నుంచి 3 వేల మందిని తరలిస్తున్నామన్నారు. జిల్లా నుంచి 75 మంది ప్రతినిధులు, రాష్ట్ర పార్టీ కోటాలో మరో ఆరుగురు సభ్యులు మూడు రోజుల పాటు జరిగే ప్రతినిధుల మహాసభలో పాల్గొంటారని అన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాల్వంచ మండలంలోని పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కలిశారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన శ్రీకాంత్, సూర్య, రవి, మహేంద్ర, రాజ్‌కుమార్, సురేష్, కొమరయ్య, బాలకృష్ణ, రవి, బోగి వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆసరా పెన్షన్‌కార్డులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

చుంచుపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త: మండలంలోని అర్హులైన లబ్దిదారులకు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను ఆదివారం నాడు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించను న్నట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు. మండలంలోని ఎన్‌కెనగర్ పంచాయతీలో ఉన్న కమ్మవారి కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరుగుతుందని, లబ్దిదారులు, మీడియా మిత్రులు పాల్గొనాలని కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ పెన్షన్ వయోపరిమితిని 67 సంవత్సరాలకు తగ్గించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం పట్టణంలో అర్హులైన వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఫైలేరియా, హెచ్ఐవీ రోగులు, బీడీ కార్మికులు, నేత, కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ప్రతీనెలా ఆసరా పింఛన్లు అందజేస్తోందన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




**చంద్రుగొండ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** మండలంలో ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ మాట్లాడుతూ.. మండలంలోని చంద్రుగొండ గ్రామ పంచాయతీ అయ్యన్నపాలెం గ్రామంలో నీటి సమస్య ఏర్పడుతుందని, దాని పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పంచాయతీ అధికారులతో సమస్యను పరిష్కరించే విధంగా సహకరించాలని తెలిపారు. మిషన్ భగీరథ నల్లాలకు కొందరు మోటార్లు బిగించడం వల్ల అయనపాలెం గ్రామంలోని కొందరికీ నీళ్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమస్యను పరిష్కరించాలని, మోటార్లు వాడుతున్న వారిపై చర్యలు తీసుకునేలా చూడాలని అన్నారు. ఇకపోతే ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి ఏఈ లక్ష్మానాయక్ మాట్లాడుతూ... గత సర్వసభ్య సమావేశంలో చెప్పిన ప్రోగ్రెసే మళ్లీ అదే తెలపడం గత సంవత్సరం కాలువ నుంచి లంకాలవాగు బ్రిడ్జిపై అలానే గానుగపాడు అన్నారం తండా గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిల పనులను పూర్తి చేయాలని ఎంపీపీ హెచ్చరించినా ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఆర్‌అండ్‌బీ అధికారులు పనితీరు ఉన్నట్లు తెలుస్తుంది. విద్యాశాఖ నుంచి ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ ఏడాది పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మండలంలోని అత్యధిక శాతం స్థానిక కేజీబీవీ విద్యార్థినులు సాధించారని, అదే విధంగా మండలంలోని మన ఊరు మన బడి అనే కార్యక్రమంలో పది పాఠశాలలకు మరమ్మతులకు గాను నిధులు మంజూరయ్యాయని, ఇందులోనే ఎనిమిది పాఠశాలల్లో పనులు పూర్తి కావొచ్చాయన్నారు. మిగిలిన రెండు పాఠశాలల్లో టెండర్లు కూడా వేయడం జరిగిందన్నారు. మరికొద్ది రోజుల్లోనే ఆ రెండు పాఠశాలలు పనులు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భోజనం బిల్లులు కూడా దాదాపు అన్ని బిల్లులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశామన్నారు. పశుశాక నుంచి డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రెండవ విడత గొర్రెల పంపిణీకి దాదాపు మండలంలోని 580 మంది విద్యార్థులు గాను ఐదు కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే లబ్దిదారులు డీడీలు తీయడం జరిగిందన్నారు. మిగిలిన వారు కూడా ఈ నెలాఖరు వరకు గడువు ఉందన్నారు. త్వరలోనే వారికి గొర్రెలను అందజేస్తామన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఏవో నవీన్ బాబు మాట్లాడుతూ... మండలంలోని రైతులు వేసిన పంటలను సర్వే చేసి నివేదిక పంపించామన్నారు. అలానే వివిధ కారణాలతో మృతి చెందిన రైతులకు భీమా అందించినట్లు తెలిపారు. అలానే రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు,. ఇదే విధంగా మండలంలో మిగిలిన వివిధ శాఖల నుంచి వారి వారి మూడు నెలల ప్రోగ్రెస్‌ని అధికారుల ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పార్వతి మాట్లాడుతూ... మండలంలోని అధికారులు అందరూ సమయపాలన పాటించాలని, అందులోని భాగంగా గత 20 రోజుల నుంచి విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్‌శాఖ అధికారులు రైతులకు ఖచ్చితంగా 24 గంటలు నాణ్యమైన కరెంట్‌ను అందించాలని ఆదేశించారు. ఎంపీడీవో అన్నపూర్ణ, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీవో తులసీరాం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన ఎంపీపీ పీఠం వివాదం

**- వైస్ ఎంపీపీకి మద్దతుగా ఎంపీటీసీలు**

**- కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా**

**- రాజీనామా చేసే ప్రసక్తే లేదు : ఎంపీపీ విజయలక్ష్మీ**



**సుజాతనగర్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** సుజాతనగర్ మండల ఎంపీపీ పీఠం వివాదం రచ్చకెక్కింది. గత కొద్ది రోజులుగా ఎంపీపీ పీఠం కోసం ఎంపీపీ, వైస్ ఎంపీపీ మధ్య నడుస్తున్న వివాదం తారాస్థాయికి చేరుకుంది. శనివారం నాడు సుజాతనగర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా ఒప్పందం ప్రకారం ఎంపీపీ పదవీ తనకు అప్పగించాలని వైస్ ఎంపీపీ, ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టింది. వైస్ ఎంపీపీకి మద్దతుగా టీఆర్‌ఎస్ ఎంపీటీసీలు 2, కాంగ్రెస్ ఎంపీటీసీ, సీపీఐ ఎంపీటీసీ 2, కో ఆప్షన్ సభ్యురాలు మద్దతుగా నిరసన దీక్షలో పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశానికి కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు. గత కొంత కాలంగా ఎంపీపీ పీఠం తనకు అప్పగించాలని వైస్ ఎంపీపీ అనిత.. ఈ విషయంలో ఎంపీపీ ఎంతకు మొండిపట్టు ఈడకపుఓవడంతో వివాదం మరింద ముదిరి నిరసన దీక్షల వరకు చేరుకుంది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బానోత్ అనిత మాట్లాడుతూ... 2019 ఎన్నికల సమయంలో ఎంపీపీ పదవీ కోసం ఇరువురి మధ్య స్థానిక ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగం పిచ్చిరెడ్డి, నాయకుల సమక్షంలో ఒప్పంద పత్రం రాసుకున్నామన్నారు. చెరి రెండున్నర సంవత్సరాలు పదవిని పంచుకునేందుకు అంగీకారం కుదిరిందని, పెద్దమనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని ఎంపీపీ తుంగలో తొక్కి తనకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. సభ్యుల సమక్షంలో మాట్లాడేందుకు పిలిచినా సైతం రాకుండా డుమ్మా కొడుతున్నారని తనకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. న్యాయంగా రాచుకున్న ఒప్పందం ప్రకారం మిగిలిన రెండు సంవత్సరాలకు ఎంపీపీ పదవి తనకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోసర్వసభ్య సమావేశాలను అడ్డుకోవడంతో పాటు న్యాయ పోరాటం చేసేందుకు సైతం సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. వైస్ ఎంపీపీకి మద్దతుగా ఎంపీటీసీలు బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, కసనబోయిన భద్రం, విజయ్, భూక్యా పద్మావతి, సభ్యురాలు మీరాంబీ, నరసింహాలు పాల్గొన్నారు.

**- రాజీనామా చేసే ప్రసక్తే లేదు... ఎంపీపీ విజయలక్ష్మీ**

ప్రజల ఓట్లతో గెలిచిన తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీనామా చేసేది లేదని ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ తేల్చి చెప్పారు. ప్రజలు 500 ఓట్ల మెజార్టీతో గెలిపించారని, కరోనా కారణంగా వారికి ఎటువంటి సేవ చేయలేకపోయానని ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తాను రాజీనామా చేయనని అన్నారు. వైస్ ఎంపీపీకి తాను ఎటువంటి హామీ ఇవ్వలేదని, ఎటువంటి అంగీకార పత్రం రాసి ఇవ్వలేదని తనకు ఎవరు హామీ ఇచ్చారో వారిని తేల్చుకోవాలన్నారు. ప్రతీసారి ఇలా తనను అవమానాలకు గురి చేయడం భావ్యం కాదని అన్నారు. ప్రజా సమస్యలపై సర్వసభ్య సమావేశంలో మాట్లాడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నానని అన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, వాటిపై అవగాహన కలిగిఉండాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ కమిటీ, ఆర్టీవో, కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌ల సంయుక్త భాగస్వామ్యంతో లీగల్ అవేర్నేస్ ప్రోగ్రాంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు పాటించి సురక్షిత డ్రైవింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించకుండా తోటి ప్రయాణీకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కేఆర్‌కే ప్రసాదరావు, కొత్తగూడెం ఆర్టీవో వేణు, ట్రాఫిక్ ఎస్సై రాజేందర్, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ మేనేజర్ శోభన్, ఎంవీఐ జైపాల్‌రెడ్డి, మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజమల్లు పాల్గొన్నారు.




## న్యూ గణేష్ యూత్ ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతం

**పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని వర్తక సంఘం భవన ఏరియాలో ఉన్నటువంటి న్యూ గణేష్ యూత్ నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. పట్టణ మహిళలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ ఎన్నిక

**ములకలపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



ములకలపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బండి కొమరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌బీ రబ్బాని ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడిగా బుగ్గ విశ్వాస్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా తిరువాయపాటి రాంబాబు, మండల ఉపాధ్యక్ష/లుగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శిగా నాగరాజు, ప్రచార కార్యదర్శిగా సురేష్, కోశాదికారిగా మహేష్, మండల సలహాదారుగా వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా గోపి, శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఆర్‌ఎంపీలు సుభాని, వెంకటేశ్వరరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు పే స్కేల్‌ఇవ్వాలి

**ములకలపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** వీఆర్‌ఏలకు పే స్కేల్‌ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా నేత ఎండీ యూసుఫ్ డిమాండ్ చేశారు. గత 41 రోజులుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు చేస్తున్న నిరసన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ చెప్పిన విధంగానే పే స్కేల్ వెంటనే అమలు పర్చాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రమోసన్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలుగా నిండిన వీఆర్‌ఏలకు పెన్షన్లు ఇచ్చి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కనకం శ్రీనివాస్, ఖమ్మంపాటి సమ్మయ్య, కంపాటి దేవమ్మ, రాయల రాములు, పాలకుర్తి లచ్చన్న, కొట్టే వెంకటేశ్వర్లు, బుల్లె పోగు వెంకటేశ్వర్లు, మీడియం లక్ష్మీలు పాల్గొన్నారు.



# సూర్యాపేట రహదారి విస్తరణ పనులు వేగవంతం

**పనుల పురోగతిని త్వరితగతిన పూర్తిచేయాలి**

**ఈనెల 10వ తేదీ నాటికి తుది గడువు**

**90శాతం పనులు పూర్తి**

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**




**ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శనివారం ఆకస్మికంగా జాతీయ రహదారి విస్తరణ పనుల్ని పరిశీలించారు. ఖమ్మం నుండి సూర్యాపేట వరకు నిర్మాణంలో ఉన్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఖమ ్మంరూరల్ మండలం పొన్నెకల్లు, తల్లంపాడు, లోక్యాతండా, కోక్యాతండా ప్రాంతాలను ఆయన సందర్శించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల తీరుతెన్నులను ఆయన స్వయంగా పనిప్రదేశాల్లోకి వెళ్లి పరిశీలన చేశారు. 92శాతం వరకు పనులు పూర్తయిన దరిమిలా యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా పనులు ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేయాల్సి న ఆవశ్యకతను అధికారులకు వివరించారు. పనులు జరుగుతున్న ఆయా గ్రామాల్లో నాణ్యతా ప్రమాణాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో పనుల్లో జాప్యం లేకుండా అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధికాగుప్త, పిఐయు ఖమ్మం పి.డి.వి.దుర్గాప్రసాద్; ఖమ్మంరూరల్ తహశీల్దార్ టి.సుమ, టెక్నికల్ మేనేజర్ జి.పద్మ, ప్రాజెక్టు మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు, లైజన్ అధికారి ఆర్.బి.సింగ్ తదితరులు ఉన్నారు.

# కొత్తగూడెంలో కోట్ల కలకలం

**- టిఫిన్ సెంటర్ యజమాని ఖాతాలో కోట్లు జమ.?**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**

జిల్లాకేంద్రమైన కొత్తగూడెంలో 'వాసవీ' కలకలం రేపుతోంది. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ సమీపంలోని ఓ టిఫిన్ సెంటర్ యజమాని ఖాతాలో, చెప్పులు కుట్టే వ్యక్తి ఖాతాలో భారీగానే డబ్బులు జమ అయిన విషయం ఇప్పుడు దావానంలా వ్యాపించింది. అసలు రాత్రికి రాత్రే వారి ఖాతాల్లో కోట్లలో డబ్బులు ఎలా జమ అయ్యాయని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే వీరిని బినామీలుగా చూపిస్తూ అసలూ సూత్రధారులు ఈ హవాలా జరిగిస్తున్నట్లు తెలుస్తోంది. టీఆర్ఎస్ ముఖ్య నాయకుడి అనుచరుడివి అని కొంత మంది, పట్టణంలో పేరొందిన ప్రముఖ బట్టల దుకాణ యజమానివి అని మరి కొంతమంది అంటున్నారు. అయితే చిన్నషెడ్డులో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న చిరు వ్యాపారస్తుడి అకౌంట్‌లో ఆరు కోట్లు వరకు డబ్బులు పడటం ఏంటని అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ విషయం ఆనోటా ఈ నోటా పడి అందరికీ తెలియడంతో అందరూ ఇదే అంశంపై మాట్లాడుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అసలు అంతపెద్ద మొత్తంలో నగదు బ్యాంకు ఖాతాలో ఎలా జమ అయ్యాయి, అవి ఎవరికీ చెందినవి, అతని ఖాతాలో ఎందుకు జమ అయ్యాయని అందరూ సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై వాసవీ గ్రూప్ బాధితుడు ఓ న్యూస్ ఛానెల్‌లో తన ఆవేదనను వెళ్లగక్కాడు. వాసవీ గ్రూప్ మోసాలను ఆయన బట్ట బయలు చేశాడు. ఈ విషయమై వన్‌టౌన్ సీఐ సత్యనారాయణను వివరణ కోరగా... తమకు ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. అయితే బినామీగా ఉన్న వ్యక్తులకు లక్షకు రూ.10 వేల చొప్పున ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.



## మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**చంద్రుగొండ, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**



చంద్రుగొండ మం డలంలో శనివారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ముందుగా స్థానిక త్రిమూ ర్తుల గుడిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి అక్కడే ఉన్న మహిళలతో ముచ్చటిం చారు. దేవాలయ పరిసరాలను పరిశీలించిన శ్రీనివా సరెడ్డి గుడి అభివృద్ధికి మీరెప్పుడు అడిగితే అప్పుడు నా వంతుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినాయక మంటపంలో అన్నదానం చేశారు. ఇటీవల మృతి చెందిన కొల్లు పకీర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శింఆరు. ఈ కార్యక్రమంలో బొజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, బాబూలాల్ పాల్గొన్నారు.

## సామర్థ్యాలు మెరుగు పర్చాలి : డిఈఓ



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

విద్యార్థులలో దాగిఉన్న సామర్థ్యాలను మెరుగుపర్చడమే ఉపాధ్యాయుని బాధ్యత అని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊట్లపల్లి యుపిఎస్ పాఠశాల, అశ్వారావ ుపేట జిల్లా పరిషత్ బాలుర, బలికల పాఠశాలలు, పేరాయిగూడెం, నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలను, నారంవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్ళి ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్న తీరును పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రాన్ని బోధించారు. నెహ్రూనగర్, పేరాయిగూడెం పాఠశాలల్లో విద్యార్థుల నోట్‌బుక్స్ ను, తొలిమెట్టు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నారంవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో వెంటనే ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాలని, 8వ తరగతి విద్యార్థులను దగ్గరలోని ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, రామారావు, సోమరాజు, హనమంతు, నాగేశ్వరావు, రాజు, కట్టా మదు తదితరులు పాల్గొన్నారు.





## పేటలో ఆర్‌డిఓ పర్యటన

**జీవో 59 అప్లికేషన్‌ల పరిశీలన**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో ఆర్‌డిఓ స్వర్ణలత శనివారం పర్యటించారు. ఈ నేపథ్యంలో ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీం క్రింద జీవో 59 ప్రకారం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సంబంధించిన స్థలాలను, గృహాలను ఆర్‌డిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సుమలతకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం

**కార్పోరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



ఖమ్మ ం కార్పొరేషన్ రోటరీనగర్‌కు చెందిన కొలకాని సుమలతకు ఉస్మానియా విశ్వవిద్యాలయం బోటనీ విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య బి.నాగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ విభాగ ఆచార్యులు నిర్మలా బాబూరావు పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్ వాటర్ క్యాలిటీ స్టేటస్ అండ్ ఫైటోప్లాంక్టన్ అంబెండెన్స్ ఇన్ పాలేర్ లేక్' అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ మహిళా కళాశాల నిర్మల్‌లో బోటనీ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న సుమలత తన పరిశోధనా కాలంలో కేంద్రం ప్రభుత్వం అందించే రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెల్లోషిప్‌లో అర్హత సాధించారు. ఇప్పటి వరకు రెండు పరిశోధనా పత్రాలను వివిధ జర్నల్‌లో ప్రచురించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, అత్తమామలు బంధుమిత్రులు అభినంధనలు తెలిపారు.

## ముగిసిన డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు

**దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



భద్రాచలం ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు మండలంలో రెండు రోజుల పాటు నిర్వహించిన డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిసాయి. బాలుర, బాలికలకు ఈ క్రీడా పోటీలు జరగ్గా 9 మండలాల నుండి 25 ఆశ్రమ పాఠశాలల, హాస్టల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. బాలికలు 320 మంది, బాలురు 340 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొదటి రోజు క్రీడా పోటీలను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది. శనివారం గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్‌లు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డి గొల్లగూడెం హెచ్‌ఎం, చీపరుగూడెం హెచ్‌ఎం, పిడిలు, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

## నగర మేయర్ పునుకొల్లు నీరజ



కార్పొరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
ఖమ్మం నగర పాలక సంస్థ నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నగర మేయర్ పునుకొల్లు నీరజ దృష్టికి మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ తీసుకెళ్లారు. వీరిలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, టీఆర్ఎస్‌కెవి, ఐఎన్‌టియుసి మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసి, కార్మిక సంఘాల జేఏసీ నేతలు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య, టీఆర్ఎస్‌కెవి మున్సిపల్ కార్మిక సంఘం నగర కార్యదర్శి చిలుకూరి సూర్యంలు ఉన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ దృష్టికి తీసుకెళ్లిన కార్మిక డిమాండ్ ముఖ్యంగా కార్మికులకు 12 క్యాజువల్ లీవులతో పాటు 9వేతనంతో కూడిన పండుగల సెలవులు, వేతనాల్లో అక్రమ కోతలు, కార్మికు లతో గ్రూపు ఇన్సూరెన్స్ చేయించాలని, పెండిం గ్ ఏరియర్స్ చెల్లించాలని, యూనిఫాం రక్షణ పరికరాలు ఇవ్వాలని, పి.ఎఫ్., ఈఎస్ఐ, వేతనాల స్లేస్లిప్పులు ప్రతినెలా కార్మికులకు ఇవ్వాలని, ట్రాక్టర్లు, స్వచ్ఛా ఆటోలకు పెట్రోల్, డీజిల్ కూపన్లు జవాన్లే నగర పాలక సంస్థ నుండి తీసకొచ్చి డ్రైవర్లకు ఇవ్వాలని, స్వచ్ఛా భారత్ ఆటో డ్రైవర్లకు వేతనాలు పెంచాలని, డంపింగ్ యార్డ్ రూట్ సరిచేసి ఆటోల రిపేర్లు నగర పాలక సంస్థ నుండే ఖర్చులు భరించాలని జెఏసీ డిమాండ్ చేసింది. వీటిని 15 రోజుల్లో పరిష్కరిస్తామని నగర మేయర్ హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. 15 రోజుల్లో సమస్యలు పరిష్కారం కానియెడల దశలవారీ ఆందోళనకు సమాయత్తం అవుతామని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. జరిగిన చర్చలో సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జినక శ్రీను, నాయకులు దొడ్డా నర్సింహారావు, నాగేశ్వరరావు, ఏఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కందుల మహేష్, హుస్సేన్, టీఆర్ఎస్ కెవి మున్సిపల్ కార్మిక సంఘం నగర ఉపాధ్యక్షులు రాజు, ఐఎఫ్‌టియు కార్మిక సంఘం నాయకులు కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆకుల గాంధీ

ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 3





మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆకుల గాంధీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా శెట్టి రంగారావులు నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య అధ్యక్షతన శనివారం జరిగి సమావేశంలో ఎంపిక చేయటం జరిగింది. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఖమిటీ ఉంచిన బాధ్యతలను అనుసరించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మున్నూరుకాపు కులస్థుల సంక్షేమం కోసం పనిచేస్తానని, అలాగే మున్నూరుకాపులకు రాజకీయాలలో సముచిత స్థానం కల్పిం చాలని, మున్నూరుకాపు కులస్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లా నుండి ఆకుల గాంధీ, శెట్టి రంగారావులను రాష్ట్ర కమిటీలోకి బాధ్యులుగా నియమించబడటాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం : తిలక్

కార్పొరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
క్షుద్బాధ లేని లోకాన్ని ప్రసాదించాలని గణనాథున్ని ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్, ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ ప్రార్థించారు. నగరంలోని గాంధీచౌక్‌లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా ఉత్సవ మండళ్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. అన్నప్రసాద వితరణ చేసిన తిలక్ భక్తులతో మాట్లా డారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్న గణేష్ భక్త మండ ళ్ళను తిలక్ అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఆయా ఉత్సవ మండళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# హమాలీ రాష్ట్ర మహాసభ జయప్రదంకై ర్యాలీ

ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 3
తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ మూడో రాష్ట్ర మహాసభ నేడు సెప్టెంబర్ 4న ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది. ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం హహాలీ సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఇండస్ట్రీ ఏరియాలో ప్రారంభమైన ర్యాలీ కరెంట్ ఆఫీస్, బైపాస్‌రోడ్డు మీదుగా రాపర్తినగర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ ర్యాలీని ఉద్దేశించి హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ నిత్యం బరువులు మోసే హమాలీలకు ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని వీరికి చట్టబద్దమైన హక్కులు కల్పించాలని కోరారు. వారిని కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలుచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సభలను ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్య ప్రారంభిస్తారని, తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడ్డ 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని వివరించారు. హమాలీలకు ఎటువంటి హక్కుగాని, భద్రతగానీ లేదని, కావున హమాలీలకు హక్కుల రక్షణ కోసం



పనికి భద్రత కోసం ఈ సభలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో హమాలీల హక్కుల కోసం పోరాటాల రూపకల్పన జరుగుతుందని వారు తెలిపారు. కావున ఈ సభలను జయప్రదం చేయాలని హమాలీ సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈమోటార్ సైకిల్ ర్యాలీలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న, ఆటోవర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ములకలపల్లి లక్ష్మీనారాయణ, హమాలీ సంఘం నాయకులు బి.రమేష్, ఐలయ్య, తిరుపయ్య, రాజు, దాసు, రామకృష్ణ, హనుమంతరావు, వీరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు ఆర్జేసీ విద్యార్థి ఎంపిక

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



సెప్టెంబర్ 22 నుండి 24వరకు పంజాబ్ రాష్ట్రంలో జరగనున్న అండర్-19 విభాగం 16వ జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు ఖమ్మం ఆర్జేసీ డిగ్రీ కళాశాల విద్యార్థి ఏపూరి సందీప్ ఎంపికయ్యారు. ఈ మేరకు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థిని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విద్యంతో పాటు వారి అభీష్టం మేరకు వివిధ రంగాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తమ కళాశాల విద్యార్థులు సైంటిస్టులుగా ప్రభుత్వ అధికారులుగా, బ్యాంకర్లుగా స్థిరపడ్డారని తెలిపారు. దీనికి తమ అధ్యాపకులు అందించే శిక్షణే కారణమని తెలిపారు. అదేవిధంగా పోటీలకు ఎంపికైన సందీప్‌ను ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, పిఈటీ బి.లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

### 18 నుండి 35 ఏళ్లలోపు వారిలో మార్పు అవసరం

### ఆత్మహత్యల నివారణలపై 6న ర్యాలీ

### ఖమ్మం సైకియాట్రిక్ సొసైటీ, ఐఎంఏ వెల్లడి




ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ఆత్మహత్యల నివారణకు తమవంతు బాధ్యతగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఖమ్మం సైకియాట్రిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రావులపాటి సతీష్‌బాబు, ఐఎంఏ అధ్యక్షులు బాగం కిషన్‌రావులు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఖమ్మం సైకియాట్రిక్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా తమ సంస్థల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచేందుకు వివిధ మార్గాల్లో కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే ఈసారి కూడా సెప్టెంబర్ 1 నుండి 10వరకు ఆత్మహత్యల నివారణ వారోత్సవాలను చేపట్టినట్లు వెల్లడించారు. ఈనెల 6న ఉదయం 9.30గం॥లకు ఐఎంఏ హాలు నుండి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, గ్రామస్థాయి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులకు దారులు తీస్తున్నాయని, అటువంటి వారిని కౌన్సిలింగ్ ద్వారా తిరిగి సాధారణ పరిస్థితికి వచ్చేవిధంగా వారిలో చైతన్యం నింపాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. 2022 సంవత్సరం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంస్థ ఆచరణ ద్వారా నమ్మకాన్ని కల్గించటం నినాదాన్నిచ్చిందని తెలిపారు. ఆత్మహత్య అనేది ఈ సమాజాన్ని పట్టిపీడిస్తుందని వాటి నుండి బయటపడేందుకు సలహాలు, సూచనలు సకాలంలో వారికి అందించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. తాము నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ టి.సురేష్, ఖమ్మం సైకియాట్రిక్ కార్యదర్శి కంభంపాటి నారాయణరావు పాల్గొన్నారు.

## జెన్‌పాక్ట్‌కు ఎస్.బి.ఐ.టి. విద్యార్థి ఎంపిక

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఖమ్మం ఎస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎంబిఏ విద్యార్థి షేక్ బాబా ప్రఖ్యాత బహుళజాతి కంపెనీ జెన్‌పాక్ట్‌కు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సదరు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తుకు ఎంతో ఉపయోకరమైన జెన్‌పాక్ట్ కంపెనీకి కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన 53 మంది ఎంబిఏ విద్యార్థులు ఈ సంవత్సరం వివిధ బహుళజాతి కంపెనీలలో ప్లేస్‌మెంట్‌లు సాధించినట్లు తెలిపారు. దీనికి కారణమైన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.జి.ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు డాక్టర్ ఎ.వి.వి.శివప్రసాద్, డా.జి.సుభాష్‌చందర్, డా.డి.విక్రమ్, జి.ప్రవీణ్‌కుమార్‌లతో పాటు టిపిఒ సభ్యులు పాల్గొన్నారు.




## అంతర్ రాష్ట్ర సర్వీసుల్లో 10శాతం రాయితీపై ప్రయాణం

### మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు

మణుగూరు, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:



టీఎస్ ఆర్టీసీ అంతర్ రాష్ట్ర సర్వీసుల్లో గరుడ రాజధానిలో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ కల్పించినట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల ఆఖరు వరకు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగుళూరు వెళ్లె గరుడ రాజధాని సర్వీసుల్లో 10 శాతం రాయితీ కల్పించినట్లు, ఈ రాయితీ శుక్ర, ఆదివారాల్లో వర్తించదని మితతా వారాల్లో వర్తిస్తుందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పించన్‌కార్డులు పంపిణీ

మణుగూరురూరల్, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:



మండలంలోని సమితిసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు పింఛన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల భారతి, ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో ఆనందం

### మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

మణుగూరు, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:

అత్యంత ప్రతి ష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసర పింఛన్లు మంజూరు చేసిందని, వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల్లో ఎంతో ఆనందాన్ని నింపిందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శనివారం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు పింఛన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేసిందన్నారు. మండలంలో కొత్తగా మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, ప్రధాన కార్యదర్శి రామిడి రామిరెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వార్డుసభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసరా లబ్దిదారులకు కార్డులు పంపిణీ

మణుగూరు, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:



మండలంలోని సాంబాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు పింఛన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయం తిరుపతమ్మ, కార్యదర్శి శ్రీనివాస్‌కుమార్, వార్డుసభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేసిన టీఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం,సెప్టెంబర్03,(ప్రభాతవార్త).



మండలపరిధిలోని మొండికుంట గ్రామానికిచెందిన ఇర్పా మారెమ్మ(35)శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా,శనివారం మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలి పార్ధివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.మృతురాలు నిరుపేద కావడంతో ఆమె అంత్యక్రియలకు నాయకులు 5500రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. సంతాపం తెలిపినవారిలో మొండికుంట సర్పంచ్,ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,పార్టీ సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి,కొల్లు మల్లారెడ్డి,వెన్న అశోక్‌కుమార్,లంకెల రమేష్, గడకారి రామకృష్ణ తదితరులున్నారు.

## అధికారిక సమావేశానికి అధికారులు గైర్హాజరు

### సమావేశానికి అధికారులు

### విధిగా హాజరుకావాలి ఎంపిపి కాళిక

కరకగూడెం,(ప్రభాతవార్త):



మండలంలో మూడు నెలలకు ఒకసారి చేపట్టిన అభివృద్ది పనులపై సమీక్షించేందుకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తూ ఉంటారు.అలాంటి సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతో తూతూ మంత్రంగా నిర్వహించి ముగించారు.శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి రేగా కాళిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి నీటిపారుదలశాఖ, ఐసిడిసి, అబ్కారీ, ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, వైద్యారోగ్యశాఖ, ఆర్టీసి, విద్యుత్‌శాఖ, రెవిన్యూశాఖ, అధికారులు గైర్హాజరైయ్యారు.వచ్చిన వారు కూడా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు.గైర్హాజరైన అధికారులపై చర్యలకు తీర్మానించి,కలెక్టర్‌కు సిఫార్సు చేయాలని ఎంపిడివో బి శ్రీనుకు సభ్యులు సూచించారు.ఈ సందర్భంగా ఎంపిపి రేగా కాళిక మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలఅభివృద్దికి కృషి చేయాలని అన్నారు.జనరల్‌బాడీ సమావేశానికి హాజరై గత మూడు మాసాలుగా మీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై సభ్యులకు మండల ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. వరుసగా మూడు సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు..

## వరద ముంపు బాధితులకు నిత్యవసరాల పంపిణీ

మణుగూరు, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:



మణుగూరు మున్సిపాలిటీలోని గోదావరి వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులను మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాటిలోని అన్నారం, కమలాపురం, చిన్నరాయిగూడెం, రాయిగూడెం కాలనీల్లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి సహకారంతో ప్రతి వరద బాధిత కుటుంబానికి 10 కేజీల బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, మంచి నూనె, చింతపండు, ఉల్లిగడ్డలు, సభ్యులు తదితర నిత్యవసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, రామిడి రామిరెడ్డి, బొలిశెట్టి నవీన్, యడ్ల శ్రీను, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, రవి, వెంకటరెడ్డి, రామస్వామి , తుంగల చంద్రకళ, సరస్వతి, తెల్లం నర్సింహారావు,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులు షురూ

మణుగూరు, (ప్రభాతవార్త),సెప్టెంబర్03:

మండలంలో వినాయక నిమజ్జన ఊరేగింపులు షురూ అయ్యాయి మణుగూరు మండల ఫోటో అండ్ విడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినయక నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్దలతో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై భోలో గణేష్ మహారాజ్‌కీ జై గణేష్ గంణపతి పప్పా మోరియా అంటూ ఆనందోత్సాహాల నడుమ నిమజ్జన కార్యక్రమంలో కేరింతలు కొడుతూ రంగులు జల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## సీపీఐ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదంచేయండి

అశ్వాపురం,సెప్టెంబర్03,(ప్రభాతవార్త).

ఈ నెల 4నుండి7వరకు శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం మండలకేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో కొండపర్తి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కార్యవర్గసమావేశంలో ఆయన కార్యకర్తలతో కలసి మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి అనంతనేని సురేష్,మండల సహాయకార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, కొండపర్తి ప్రసాద్,కార్యవర్గసభ్యులు ముత్తబోయిన వెంకటేశ్వర్లు, దంతాల జగదీష్,రాయపూడి రాజేష్,మెలాపురం సురేందర్‌రెడ్డి, చెలికాని శ్రీనివాస్,ఎడల్లి కమలాకర్,అక్కినపల్లి నాగేంద్ర, ఈసంపల్లి పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఫారెస్టు జట్టుపై గెలుపొందిన మున్సిపాల్టీ జట్టు ఘన విజయం

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగ మున్సిపాల్టీ అధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో మున్సిపల్ పాలక వర్గం జట్టు ఫారెస్టు జట్టుపై ఘన విజయాన్ని సాధించింది. శనివారం 24 ఏరియా సింగరేణి గ్రౌండ్ నందు జరిగిన ఫైన్ పోటీలో మొదట బ్యాంటింగ్ చేసిన ఫారెస్టు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 61 పరుగులు చేసింది. అనంతరం బ్యాంటిగ్ ప్రారంభించిన మున్సిపల్ జట్టు అది నుంచి పై కనర్చుతు 7 ఓవర్లలో విజయ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ ఆటలో వినోద్, విక్రమ్‌లు చక్కటి బ్యాంటింగ్ చేసి మున్సిపల్ జట్టుకు విజయాన్ని అందించారు. అయితే గత నెల జాయతీ క్రీడా దిన్సోవతం సందర్భంగ మున్సిపాల్టీ అధ్యర్వయంలో క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ రెండు జట్లు ఫైన్‌లు చేరుకోగ వర్షం కారణంగ ఫైనల్ మ్యాచ్ వాయిదా వేసారు. అనంతరం శనివరాం ఈ పోటీను నిర్వహించిన్నట్లు కమీషన్ ఆంకు షావాళిల తెలిపారు. ఈ ఫైనల్ పోటీల్లో గెలుపోందిన జట్టుకు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వర్లు మెదటి ట్రోఫీని జట్టు కెప్టన్ కౌన్సిలర్ నవీన్‌కు అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన ఫారెస్టు జట్టుకు కమీషనర్ ఆంకుషావాళీ రెండో ట్రోఫీని అందజేశారు. పోటీల్లో పాల్గొన్న రెండు ప్రెస్‌క్లబ్ జట్లుకు పార్టీసిపేషన్ ట్రోపిలను అందించారు. ఈ క్రీడలకు అంకర్‌గా రాందేవ్, అంపైర్‌గా నజీముద్దీన్‌లు వ్యవహరించారు.



# ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని మానవహారం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** రాష్ట్ర విభజన జరిగి, ఆ తర్వాత జిల్లాలు, మండలాలు, రెవిన్యూ డివిజన్ల విభజన జరిగినా ఇల్లెందు ప్రాంతాన్ని గుర్తించక పోవడం బాధాకరమని రెవిన్యూ డివిజన్, కొత్త మండలాల సాధన కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, కన్వీనర్ అబ్దుల్ నబి అన్నారు. ఇల్లెందును రెవిన్యూ డివజన్‌గా కొమరారం, బోడు, సుదిమళ్లలను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా కొనసాగుతున్న ఉద్యమానికి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావంగా శనివారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించి జగదాంబ సెంటర్లో విద్యార్థులతో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి సంఘాల నుంచి కాంపాటి పృధ్వి, హరీస్‌గౌడ్, అభిమన్యు, గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇల్లెందు ఆదివాసి గిరిజన ప్రాంతానికి కేంద్రంగా ఉన్నప్పటికీ రెవిన్యూ పనుల కోసం ఆదివాసీ గిరిజనులు వంద నుంచి 150 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. భౌగోళికంగా అన్ని అర్హతలు కలిగిన ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, బోడు, కొమరారం, సుదిమళ్లలను కొత్త మండలాలుగా ప్రకటించి ప్రజల మనోభావాలను గౌరవించాలని కోరారు. అఖిలపక్ష నాయకులు దేవులపల్లి యాకయ్య, నాయిని రాజు, సారయ్య, ముద్రగడ వంశీ, పులి సైదులు, నాగారపు రాములు, ప్రజా లేబర్ పార్టీ నాయకులు భట్టు శ్రీనివాస్‌లు విద్యార్థులు నిర్వహించిన సంఘీభావ కార్యక్రమా నికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్సీ బోస్, బంధం నాగయ్య, డి.ప్రసాద్, ఆలేటి కిరన్, దేవరకొండ శంకర్, వజ్జ సురేష్, ఉడుత ఐలయ్య, జాఫర్, కాలంగి హరికృష్ణ, భూక్య రమేష్, పీడీఎస్‌యూ నాయకులు ఎనగంటి వంశవర్ధన్, పార్థసారథి, సాయి తరుణ్, గంగాధర గణేష్‌లు పాల్గొన్నారు.



## జేకే ఓసీ కోసం ప్రభుత్వ భూమిని పరిశీలించిన అదనపు కలెక్టర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో నూతనంగా ప్రారంభించనున్న జేకే ఓసీకి కావాల్సిన ప్రభుత్వ భూమిని జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. సింగరేణికి కావాల్సిన 94 హెక్టార్ల భూమిని స్థానిక తహసిల్దార్ కృష్ణవేణితో కలిసి ప్రభుత్వ భూమికి సంబంధించిన దస్త్రాలను పరిశీలించి అటవీ, రెవిన్యూ, సింగరేణి అధికారులతో భూమి స్వాధీనం గురించి చర్చించారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, అధికారులు బండి సత్యనారాయణ, డీఆర్‌వో సల్మాన్‌రాజు, ఎస్టేట్ అధికారులు భూక్య తావుర్యా, శివ, మహేష్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ర్యాగింగ్ అనే భూతాన్ని తరిమి కొట్టాలని ఇల్లెందు సీఐ బానోత్ రాజు తెలిపారు. ఇల్లెందు పట్టణంలోని 14 నెంబర్ బస్తీలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ భరత్‌కుమార్ అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ రాజు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందాలని సూచించారు. సీనియర్లు, విద్యార్థుల పరిచయాల పేరుతో జూనియర్లను ర్యాగింగ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి రోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడల సామాగ్రి కావాలని విద్యార్థులు కోరగా త్వరలో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ సంద బింధు మాట్లాడుతూ యుక్త వయసులో చదువులపై కాకుండా వేరే ఇతర వ్యామోహాలపై ద్యాస పెట్టొద్దన్నారు. విద్యార్థులతో ర్యాగింగద్ చేయమని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తొర్తి జాన్, విలియం ప్రసాద్, సంద ప్రవీణ్, సూరజ్ పాసి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వినతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందును రెవిన్యూ డివిజన్, నూతన మండలాల సాదన కమిటీ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో పలు ఉద్యమాలు చేపడుతున్నామని జిల్లా పరిషత్ నుంచి కూడా సహకారం కావాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్యకు శనివారం వినతి పత్రం అందజేశారు. జిల్లా పరిషత్ నుంచి తీర్మానం చేస్తూ సీఎస్‌కు పంపాల్సిందిగా అఖిలపక్ష నాయకులు జెడ్పీ ఛైర్మన్‌ను కోరారు. జెడ్పీ ఛైర్మన్‌ను కలిసిన వారిలో సాదన కమిటీ ఛైర్మన్ గుమ్మడి నర్సయ్య, కన్వీనర్ అబ్దుల్ నబి, సీపీఎం నాయకులు దేవులపల్లి యాకయ్య, సీపీఐ నాయకులు ఏపూరి బ్రహ్మం, బంధం నాగయ్య, ఉడతా ఐలయ్య, కాంగ్రెస్ నుంచి పులి సైదులు, ఈశ్వర్‌గౌడ్, ప్రజాపంథా నుంచి మాచర్ల సత్యం, రేసు బోసు, తెలుగుదేశం పార్టీ నుంచి చందావత్ రమేష్‌బాబు, వైఎస్ఆర్‌టీపి నుంచి రాములు, లేబర్ పార్టీ నుంచి భట్టు శ్రీనివాస్, ఆదివాసీ సంఘం నుంచి దనసరి రామ్మూర్తిలు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా క్రికెట్ టోర్నమెంట్

**ఇల్లెందు, ప్రభాతవార్త :** క్రీడా దినోత్సవం సందర్భంగా ఇల్లెందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో మున్సిపాలిటీ డిపార్ట్‌మెంట్ జట్టు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ జట్లు తలబడ్డాయి. వర్షం కారణంగా రద్దైన ఫైనల్ మ్యాచ్ శనివారం నిర్వహించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 61 పరుగులు చేశారు.

62 పరుగుల లక్ష్యంతో దిగిన మున్సిపాలిటీ డిపార్ట్‌మెంట్ జట్టు 7 ఓవర్లలోనే 62 పరుగులు సాధించి విజయం పొందారు. అనంతరం విజేతలకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకు షావలి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఏఈ శంకర్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.




## ప్రైవేటీకరణను అడ్డుకొని సింగరేణిని కాపాడుకుందాం

**టేకులపల్లి, సెప్టెంబర్3 ప్రభాతవార్త:** సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకొని సింగరేణి కాపాడుకుందామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేవోసి ఫీట్ సహయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కొయగూడెం ప్రాజెక్టు కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేసి కేవోసి ఇంచార్జ మేనేజర్ బ్రహ్మంకు వినతిపత్రం అందజేశారు. కోయగూడెం 3 ఓపెన్‌కాస్టును కేంద్ర ప్రభుత్వం ఆరబిందో ప్రైవేట్ కంపెనీకి కేటాయించడాన్ని వెంటనే రద్దు చేసి సింగరేణికే ఇవ్వాలని అన్నారు. కొల్ ఇండియా కార్మికులకు సింగరేణిలో అధికారులకు ఇచ్చినట్లుగా అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్‌ను కార్మికులకు తిరిగి చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు యాజమాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 9న ఇల్లందు ఏరియా జీయం కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులందరు హజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎ శ్రీనివాస్, సర్వర్, భావ్‌సింగ్, ఖద్దూస్, కనకరాజు, ఇబ్రహీం, రాజ్యా, వెంకటనర్సయ్య, బుగ్గ భద్రయ్య, కాంట్రాక్టు కార్మికులు బాలు, రవి, చంద్రశేఖర్, రాజశేఖర్, నవీన్, చిన రామయ్య, ప్రేమ్ పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు రండి

**గుండాల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** సిపిఐ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వాగబోయిన రమేశ్ అన్నారు. శనివారం మహాసభల వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. మహాసభలు ఈ నెల 4 నుండి 7 వరకు రంగారెడ్డి జిల్లా శంశాబాద్ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ మూడవ మహాసభలకు నాయకులు, మేధావులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, షాహిద్, గంగాధరి హరీష్, బత్తిని విక్రమ్ పాల్గొన్నారు.

## జీపీడీపీ యాక్షన్ ప్లాన్ పై విఓ ఓబీలతో సమీక్ష

**ఇల్లందురూరలల్,, ప్రభాతవార్త:** గ్రామాపంచాయతీ డెవలప్మెంట్ మరియు గ్రామాల్లో పేదరిక తగ్గింపు అంశాలపై ప్రణాళిక రూపొందించేందుకు శనివారం



ఎంపీడీఓ సమవేశం మందిరింలో వీఓలు, ఓబి సభ్యులు, వీఓఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నాగజ్యోతి జీపీడీపీ యాక్షన్ ప్లాన్ తయారీ అంశాలపై వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రళాలిక తయారీ చేసి ఆక్టోబర్ 2 వతేదిన గ్రామ సభ నిర్వహించి సభ అనుమతి తీసకోవాల్సి ఉంటుందన్నారు. సర్పంచుల, కార్యదర్శులతో నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ ఏపీఎం దూర్గారావు, ఏపీఎం సుభాష్, సీసీ నర్సింహారావు, మండల సమైక్య అధ్యక్షురాలు ఊకే నాగమణి, కార్యదర్శి సౌజన్య, కోశాధికారి సద్గుణ, సీసీలు భూలక్ష్మి, రాంబాబు, రామ్మూర్తి, కోమ్మాలు, నాగేంద్ర, లాలయ్య, సంపత్, ఆకౌంటేంట్ నందకుమారి పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** నేడు పట్టణంలోని 11 కేవి విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేయనున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహన్నం 1 గంట వరకు గోవింద్ సెంటర్, కోర్టు ఏరియా, బుగ్గవాగు, బ్రిడ్జి, సిక్కుబజార్, ఆమ్‌బజార్, స్వప్నలాడ్జీ, ఎస్‌బిఐ బ్యాంక్, చర్చి ఏరియా వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికాఉలు తెలిపారు. వినియోగదారు ల ఈ అంతారయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల పరిశుభ్రతపై అవగాహన

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి పాఠశాలలో శనివారం పాఠశాల పరిశుభ్రత చర్యలల్లో పాఠశాల పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశుభ్రత మానవ ఆరోగ్యానికి ప్రథమ మెట్టు అని ఆరోగ్యవంతమైన జీవితం దేశ అభివృద్ధికి దోహదమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులు గ్రహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నరసమ్మ, బి.శ్రీనివాసరావు, సురేష్‌బాబు, సీతామహాలక్ష్మి, మేరి, పద్మావతి, విష్ణుప్రియ, వీరభద్రం, వీరన్న, లక్ష్మినారాయణ, శ్రీనివాసరావు, ధనలక్ష్మి, నస్రిన్, కృష్ణవేణి, జోష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మండలంలో పొంగులేటి విస్తృత పర్యటన



దమ్మపేట రూరల్ ప్రభాతవార్త : మండలంలో శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ముందుగా గండుగులపల్లి గ్రామంలో కోటగిరి రవీంద్రనాయక్ సతీమణి కోటగిరి అరుణకుమారి అనారోగ్యంతో అకాలమరణం చెందిన వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. షుమారుగా అర్ధగంట సమయం కేటాయించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగుపల్లి లోని కాలనీలో భూక్యా వెంకటేశ్వరరావు బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చివరిగా పొన్నగంటి వెంకయ్య గారి అల్లుడు చీకటి లక్ష్మీనారాయణ గుండె పోటుతో అకాల మృతి చెందిన సంగతి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అకాలమృతి చెందినవారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమంలో వారి వెంట తాళ్ళూరి బ్రహ్మయ్య, మట్టా దయానంద్, తుంబూరు దయాకర్ రెడ్డి, దేశిరెడ్డి మాధవరెడ్డి, కందిమళ్ళ సర్వేశ్వరరావు, ఇస్లావత్ నాగమణి, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, నాయకులు కోటగిరి సత్యంబాబు, దారా యుగంధర్, రావు గంగాధరరావు, పర్వతనేని ప్రసాద్, జారే ఆదినారాయణ, యరగొర్ల రాదాకృష్ణ, మండల టిఆర్యస్ యువత అధ్యక్షులు చామర్తి గోపిశాస్త్రి, కార్యదర్శి విద్యాసాగర్, కుంపటి వేణు, కుంపటి సత్యం వైయస్సార్ టిపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సోయం వీరభధ్రం, తదితరులు ఉన్నారు.




## పంచాయితీ కార్యాలయాల్లో ఆసరా పెన్షన్ల పంపిణీ



దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్3 ప్రభాతవార్త : స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో శనివారం సంబందిత పంచాయితీల సర్పంచ్, ఉప సర్పంచ్ లు పెన్షన్‌లను లబ్దిదారులకు అందించారు. క్రొత్త పెన్షన్ల కొరకు త్వరలో ధరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, స్థానికులు కౌలూరి నాగయ్య, చిట్టిబాబు, యార్లగడ్డ బాబు, రామిశెట్టి పుల్లారావు తదితరులు ఉన్నారు.

## ఆధునిక భారతంలో వ్యవసాయ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: ఆదునిక భారతంలో వ్యవసాయ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని రవి హైబ్రిడ్ విత్తన సంస్థ జిల్లా అధినేత మన్నెపల్లి రవి పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ కళాశాలలో 8వ విశ్వ విద్యాలయ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మవిశ్వాసం, మనోమేధస్సు ఉంటే ప్రతీ విద్యార్థి విజయాన్ని సాధించడం సులభం అని అన్నారు. ప్రపంచ వ్యాప ంగా వ్యవసాయ విద్యకు, వ్యవసాయ విద్యార్థులకు ఎంతో ప్రాధాన్యత ఉందని కొనియాడారు. ఆధునిక మరియు అంత:కరణశుద్ధితో వ్యవసాయ విద్యార్థులు భారత దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయాలన్నారు. ఆవిర్భావం పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి అసోసియేట్ డీన్ డి వెంకన్న, సీనియర్ ప్రొఫెసర్ కె గోపాల కృష్ణమూర్తి, డాక్టర్ ఎవిఎస్‌రెడ్డి, ఎం రాంప్రసాద్, సిద్ధప్ప, నీలిమ, కృష్ణతేజ, కె శిరీష, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వాసవిక్లబ్ ఫౌండర్ పుట్టినరోజు వేడుక



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాసవిక్లబ్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్త పుట్టినరోజు వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మసేవా సదనం ఆశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో వాసవిక్లబ్ ద్వారా చేపడతున్న సేవా కార్యక్రమాలు, క్లబ్ స్తాపించిన గుప్త గురించి కొన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మోహన్‌రావు, ఆర్యవైశ్య సంఘ టౌన్ ప్రెసిడెంట్ కలకోటి లక్ష్మినారాయణ, మహంకాళి బాలకృష్ణ, కలకోటి సత్యనారాయణ, యశోద సందీప్ పాల్గొన్నారు.

## ఎల్.జీ షోరూంలో అగ్నిప్రమాదం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు గల ఎల్.జీ షోరూంలో శనివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంబవించింది. షోరూం యజమాని సమాచారం మేరకు భద్రాచలం అగ్నిమాపక సిబ్బంది మరియు పోలీసు యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్‌సర్క్యూట్ వలన జరిగి ఉండవచ్చునని ప్రాథమిక అంచనాకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది సుమారు రూ.10లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలియజేశారు. షోరూం యాజమాన్యం ఈ అగ్నిప్రమాదంపై పూర్తి విచారణ జరపాలని సుమారు రూ.42 లక్షలు ఆస్తినష్టం సంబవించిందని, షోరూంలో ఉన్న విలువైన రిఫ్రిజిరేటర్‌లు, టీవీలు, వాషింగ్‌మిషన్‌లు, ఎయిర్ కండిషనర్‌లు వంటి విలువైన వస్తువులన్ని పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతులందరికి పామాయిల్ మొక్కలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: ప్రణాళిక ప్రకారం రైతులకు పామాయిల్ మొక్కలు ఇస్తున్నట్లు ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ వి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ యాక్ట్ 1993 ప్రకారం కంపెనీకి కేటాయించిన జోన్‌లో మొక్కలు సంబంధిత కంపెనీ నుండి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున మనప్రాంతంలోని నారంవారిగూడెం నర్సరీ నందు రైతులకు కావల్సిన



పామాయిల్ మొక్కలు నాణ్యతతో పెంచడం జరుగుతుందని కావున రైతులు నారంవారిగూడెం నర్సరీ నుండి మాత్రమే మొక్కలు తీసుకోవాలని రైతులకు సూచించారు. గత 2,3 సంవత్సరాలుగా మొక్కలు తీసుకొని రైతులకు సబ్సిడీ మీద రూ.20కి మొక్కలను సీనియార్టీ ప్రాతిపదికన ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు తొందరపడి ఇతర ప్రైవేట్ కంపెనీల నుండి గాని, ఇతరత్రా పద్దతుల్లో కొనకూడదని అన్నారు. అదే విధంగా ఎవరైనా పట్టాదార్ పాస్‌పుస్తకం లేనట్లయితే పూర్తి ఖరీదు రూ.250చొప్పున మొక్కలు సంబంధిత క్షేత్రస్థాయి అధికారి విచారణ చేసిన పిమ్మట మార్గదర్శకాల ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈవిషయాలను గమనించాలని కోరారు.

## వికెడివి కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: స్థానిక వికెడివి కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలికారు. కాగా విద్యార్థులు పలు సంస్కృతిక ప్రదర్శనలు చేసి అలరించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లడుతూ ఇంటర్ విద్య ఎంతో ప్రాముఖ్యమైనదని విద్యార్థులు క్రమశిక్షణతో తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించుకోవడానికి ఇంటర్ విద్య ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషుబాబు, దమ్మపేట వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు శిక్షణలో తర్ఫీదుకై దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త : ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించుటకు వివిధ శిక్షణలో తర్ఫీదు ఇవ్వడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో రిటైల్ సేల్స్, ఫార్మసీ అసిస్టెంట్ పోస్టులకు, వైటిసి భద్రాచలం నందు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, సోలార్ ప్యానల్ టెక్నీషియన్ అండ్ ఇన్స్టలేషన్స్ పోస్టులకు, వైటిసి భద్రాచలం, వైటిసి ఖమ్మం నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన యువతీ, యువకులు పదో తరగతి నుండి డిగ్రీ/బి.టెక్ శిక్షణ కోసం కులం, ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ ఫోటో, స్టడీ పత్రాలతో ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్ ప్రక్కన గల వైటిసి నందు ఈనెల 5 వతేదీ నుండి 7 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు గిరిజన యువ శిక్షణ కేంద్రాలలో యూనిఫాం, నోట్‌బుక్స్‌తో పాటు ఉచిత భోజన వసతి, శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తారని, వివరాలకు 8309123536, 9515627797, 9676744742 లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

–

## గణపతి మంటపాల వద్ద అన్నదానం

దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్3 ప్రభాతవార్త : స్థానిక జీడిగింజల గోడౌన్‌ల కూడలి వద్ద, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి పంచవంరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం కమిటీ సభ్యులచే అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కాగా గణపతి విగ్రాహాన్ని శ్రీపాద రామాచారి దంపతులు అందజేశారు. ఇక్కడి పోటీలతో పాటుగా బోసుబొమ్మ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద డాన్స్ పోటీలకు స్థానిక ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి రామభద్రం దంపతులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్థానికులు బవిరి శెట్టి రాము, పసుమర్తి సత్యనారాయణ, తాళ్ళ సాయి బ్రదర్స్, సుధాపల్లి నాగరాజు, రుద్రం విష్ణు, వంశి ,గోపాల్, మహేష్, శివ, సతీష్, వెంకట్, చందు, రామకృష్ణ, చారి తదితరులు ఉన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణామాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ కారా ్యలయం వద్ద వివిద రకాల పోషకాలతో చేసిన పదార్థాలను ప్రదర్శిపంచేసి అవగాహన కల్పించారు. కాగా కార్యక్రమానికి ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి హాజరై మాట్లాడుతూ పేద పిల్లల ఎదుగుదలకు, గర్భిణీల ఆరోగ్యం కోసం సిఎం కెసిఆర్ ఐసిడిఎస్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పోషణాలోపం లేకుండా అంగన్‌వాడీలు కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి వరలక్ష్మి, సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సౌజన్య, పద్మావతి, సర్పంచ్‌లు అట్టం రమ్య, నార్లపాటి సుమతి, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు వైరా లయన్స్‌క్లబ్ సన్మానం

*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*



జిల్లా 320ఈ గవర్నర్ లయన్ తీగల మోహన్‌రావును వైరా లయన్స్ క్లబ్ అభినందనలు తెలియజేసింది. జిల్లాలో నూతనంగా 10 క్లబ్‌లు ఏర్పాటు చేసి మన ఎండి 320 మల్లిపుల్ డిస్ట్రిక్ట్‌లోనే ప్రధమస్థానంలో నిలిచి గోల్డ్ అంబాడిసర్ అవార్డు అందుకున్న తీగల మోమన్‌రావు వైరాలో జరిగిన కార్యక్రమంలో ఆయన అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, వైరా క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా సభ్యులు నూకల వాసు, వై.బుచ్చిరామారావు, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి సత్యంబాబు, కొణతాలపల్లి సుబ్బారావు ఉన్నారు.

## తండాల్లో ఇంటింటా ఆసరా ఐడీ కార్డులు పంపిణీ



*రఘునాథపాలెం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రాతినిథ్యం వహిస్తున్న ఏకైక రఘునాథపాలెం మండలానికి విడుదలైన వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లకు సంబంధించిన మంజూరీ ధృవీకరణ



పత్రాలను అందుకున్నారు. తండాల్లో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి మంజూరైన ఆసరా పింఛన్ల ఐడీ కార్డులను ఇంటింటా పంపిణీ చేశారు. మంత్రి ఆదేశాలను పురస్కరించుకొని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమక్షంలో మండల ప్రథమ పౌరురాలు, జిల్లా ప్రాదేశిక సభ్యురాలు సమన్వయంతో అధికారుల సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పంపిణీ సభలో వాటిని అందించారు. ముందుగా గ్రామంలో చాటింపు ద్వారా మంజూరైన జాబితా ప్రకారం 57ఏళ్లు నిండిన వారికి మంజూరీ పత్రాలను అందజేశారు. మండల వ్యాప్తంగా సుమారు 25 తండాల్లో అధిక శాతం గిరిజన లంబాడీ లబ్దిదారులు ఈ పింఛన్ల ధృవీకరణ పత్రాలను అందుకోవటం జరిగింది. మండలంలో మొత్తం 40 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ వాటిల్లో సింహభాగం 25 తండాలు ఉండటం విశేషం. మిగిలిన 15 పంచాయతీల్లో కూడా అక్కడక్కడ మంజూరైన పింఛన్ల పత్రాలను అందజేశారు. రేగులచెలక, కోయచలక, కోటపాడు, జి.కె.బంజర, చింతగుర్తి, రాంక్యాతండా, సోనియాతండా, మల్లేపల్లి, వి.వి.పాలెం, రఘునాథపాలెం, చిమ్మపూడి, పాపటపల్లి, సుఖినితండా, పంగిడి, పుటానితండా, ఈర్లపూడి, కోయవెంకయ్యబంజర, కొర్లబోడుతండ, తీర్థాల గ్రామాల్లోని లబ్ధిదారులు అందుకున్నారు. ఎంపీపీ భూక్యా గౌరి, జెడ్పీటీసీ మాళోతు ప్రియాంక, ఎంపీడీవో రామకృష్ణ, పర్యవేక్షకులు జానీమియా, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీల నిధులపై బిజెపి నాయకుల దరఖాస్తు

*అశ్వాపురం, సెప్టెంబర్03, ప్రభాతవార్త.*

2014 నుండి 2022వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుతా ్వల నుండి మండలానికి,మండలంలోని 24గ్రామ పంచాయితీలకు మంజూరైన నిధులు తెలపాలని కోరుతూ శనివారం బారతీయ జనతా పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌కు,పంచాయితీ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరుతూ దరఖాస్తులను అందజేశారు.దరఖాస్తులు అందజేసినవారిలో పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య ఉన్నారు.

## గణేశునికి ప్రత్యేక పూజలు

*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*



వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ఆ విఘ్నేశ్వరుని యొక్క ఆశీస్సులు అందరికీ కలగాలని ఏ పనిచేపట్టినా ఎటువంటి విఘ్నాలు లేకుండా ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అన్నారు. వైరాలోని శ్రీసాయి గణేస్ ఉత్సవ కమిటీ ో నిర్వహిస్తున్న మండపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా సామాగ్రి అలంకరణ నిమిత్తం రూ.2వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, క్లబ్ బాధ్యులు అబ్బూరి రమేష్, మచ్చా రామారావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, మహిళా భక్తులు చింతోజు సీత, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలస్థాయి బాలల పరిరక్షణ సమావేశం



*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*

వైరా మండలలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం వైరా మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని, కార్యదర్శిగా మండల పరిషత్ అధికారి వెంకటపతిరాజు, సిడిపివో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. మిగతా 12 మంది సభ్యులు తహశీల్దార్ అరుణ, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, వైద్యాధికారి నాగరాజు, కె.చందు, ఎస్సై వీరప్రసాద్, ఏపిఎం శ్యామ్, సర్పంచ్‌లు, సెక్రటరీ తదితరులు కమిటీలు సభ్యులుగా కొనసాగుతారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ చైల్డ్ ఆఫీసర్ విష్ణుచందన, డిసిపిలా సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని 22 పంచాయతీల సెక్రటరీ కూడా పాల్గొంటారు. బాల కార్మికుల గురించి బాలల అక్రమ రవాణా గురించి, శారీరక, మానసిక వేధింపులు బిక్షటన, బాలల పట్ల వివక్ష లైంగిక వేధింపులు తదితర అంశాల పరిరక్షణలో కొనసాగుతాయని చెప్పారు. బాలల పట్ల తప్పుగా ప్రవర్తించిన వారికి చట్టపరంగా చర్యలు తీసుకోవడం కూడా జరుగు తుందన్నారు. మూడు నెలలకొకసారి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## విజయ్ డిజిటల్ స్టూడియో ప్రారంభం

*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*

వైరా పట్టణం పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ డిజిటల్ స్టూడియోను ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, అనుమోలు కమల శనివారం ప్రారంభించారు. ఉద్యోగాల కోసం ప్రభుత్వం మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి ద్వారా స్వశక్తితో జీవిస్తున్న నిరుద్యోగ యువతకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. వైరా పరిసర ప్రాంతాల ప్రజలు విజయ్ డిజిటల్ స్టూడియోను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడియో యజమాని బత్తుల విజయ్, బత్తుల ప్రమీల, బత్తుల కరుణ, భైరవ అనిత, గోగుల దుర్గా, గోగుల వెంకన్న, ఓర్సు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రేచర్ల బజార్‌లో మహా అన్నదానం

*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*



12వ వార్డు రేచర్ల బజార్ నందు రేచర్ల యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ం ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైరనమన్ ముళ్ళపాటి సీతారములు, వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, కట్ల రంగారావు, నంబూరు కార్తీక్, దార్న వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేచర్ల నర్సింహారావు, రేచర్ల రామారావు, రేచర్ల శ్రీనివాసరావు, కట్టా నాగేశ్వరరావు, తూమాటి వెంకటేశ్వర్లు, యువజన విభాగ నాయకులు రేచర్ల వెంకటేష్, రేచర్ల సైదులు, షేక్ అంజాద్‌పాషా, జానయ్య, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, నవీన్, బడిశా రవి, బుస్సా గోపి, సాయి, శ్రీకాంత్, అజిత్, సత్రం బజార్ యువత, కంభంపాటి సత్యనారాయణ, రాము, నాని, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ యూత్ కమిటీ నిత్యాన్నదానం



*కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోని వెంకటియాతండాలో 2వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద దాతల సహకారంతో గణేష్ యూత్ కమిటి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. శనివారం గుగులోతు రవి, రాధ దంపతులు అన్నదానం ఏర్పాటుచేసారు. యూత్ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దాతల గోత్ర నామాలతో కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో బానోతు బాలునాయక్, జర్పుల లాలు, రాందాస్, భగవాన్‌లాల్, వాంకుడోతు గోపాల్‌నాయక్, బానోతు రవి, భాస్కర్‌నాయక్, రాంసింగ్, పడిత్యా, ప్రేమ్‌కుమార్, జగన్, కుమార్, అఖిల్, రాజేష్, మోహన్, హర్ష, ఇంద్రజిత్ పాల్గొన్నారు.

## మారనున్న గ్రామాల రూపు రేఖలు

**- ఆరు గ్రామాలకు రూ. 20లక్షల నిధులు మంజూరు**



*కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

గ్రామాలలో మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆదీ ఆదర్శ యోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తుంది. ఈ పథకం కింద ఎంపికైన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించటంతోపాటు అంతర రహదారులు, ఇతర పనులను చేపట్టేందుకు నిదులు విడుదల చేయను న్నారు సింగరేణి మండలంలో మాదారం, సూర్యాతండా, దుబ్బతండా, కోమట్లగూడెం, మాణిక్యారం, ఉసిరికాయల పల్లి గ్రామాలకు రూ 20లక్షల వంతున నిదులు మంజూరీ అయ్యాయి. ఈ నిధులతో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, చిన్నారుల క్రీడా సామాగ్రి, టివిల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, సిసి రహదారుల ఏర్పాటు చేయనున్నారు. ప్రధానంగా గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వసతులు కల్పించనున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్, కార్యవర్గం, కార్యదర్శులతో తీర్మానాలు కూడా ప్రతిపాదించారు. ఎంపిక చేసిన గ్రామాలలో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. ఈ నిదుల ద్వారా చేసే పనులు పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపిడివో తెలిపారు.

## జిఎస్‌టి పేరుతో ప్రజలపై పెనుభారం

*వైరా, సెప్టెంబర్03, ప్రభాతవార్త:*



సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిప ్రత్రం సమర్పించారు. వైరా, కల్లూరు డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి పేరుతో సామాన్య ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి వంట గ్యాసన, పెట్రోల్ డీజిల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచాయని, దీనివలన మద్యతరగతి వర్గ ప్రజలు బ్రతుకు భారంగా గడుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలను మోసగిస్తే కుడి చేత్తో ఇస్తూ ఎడం చేత్తో లాక్కుంటుందన్నారు. గత ప్రభుత్వాల పరిపాలనలో వారికి బుద్ధి చెప్పినట్లుగా ప్రజలు చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల నాయకులు షేక్ జాని, బండారి భద్రయ్య, పూర్ణకంటి సైదుబాబు, షేక్ నాగుల్‌మీరా, పివోఎల్ జిల్లా నాయకులు గండికోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి ఆధ్యాత్మికతతో కూడిన జీవనం కొనసాగించాలి

**ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వీరభద్రం గురూజీ**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*





ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలు, ఆధ్యాత్మితకతతో కూడిన జీవనం సాగించాలని ఆధ్యాత్మిక వేత్త వీరభద్రం గురూజీ హితబోద చేశారు. గణేష్ నవరాత్రి మహోత్స వాలలో భాగంగా నాల్గవ రోజు పట్టణంలో శివారు ఏర్పాటు చేసిన ప్రసన్న గణపతి క్షేత్రంలో శనివారం వీరభద్రం గురూజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా దారి తప్పుతున్న సమాజిన్ని సరైన గాడిలో పెట్టడానికి వినాయకతత్వంతో కూడిన ఆధ్యాత్మికత జీవనం ఎంతగానో దోహదపడు తుం దని ప్రముఖ సైకాలజీ నిపుణులు డాక్టర్ వీరభద్రం అన్నారు. ప్రతి ఒక్కరు. వినాయకతత్వం, తెలుసుకునేందుకు ప్రతి నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. వినాయ కుడు అందరికీ అన్ని చోట్ల అందుబాటులో ఉంటూ అనుగ్రహిస్తున్న విషయం నేటి నాయకులు గమనించుకోవాలన్నారు. సామాజిక చైతన్యంకోసం, సామూహిక చైతన్యం కోసం నాడు స్వాతంత్రోద్యమ మసయం బాలగంగాధర్ తిలక్ వానాయక ఉత్స వాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. వినాయకుడు గొప్ప సహనశీలి అని శత్రువుని కూడా తన వాహనంగా మార్చుకున్నాడని అన్నారు. సంకుచితత్వం వదిలి ఈ తత్వాన్ని ప్రజలకు తెలియజేయడమే వినాయకుడికి మనం చేసే నిజమైన పూజలని అన్నారు. ప్రకృతిని ప్రేమించే తత్వం వినాయకుడిలో ఉందని అందుకే వినాయకుడికి పూజలు చేస్తారని అన్నారు. మనందరరిలో వినాయకతత్వం నిండి ఉండాలని ఆకాక్షించారు. ఈ సందదర్భంగా విశ్వశాంతి పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ అర్జున్‌కు ఘన సత్కారం చేయడం జరిగింది.

# అన్నారుగూడెంలో పోషకాహార మాసోత్సవాలు

*తల్లాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం అంగన్‌వాడీ కేంద్రం-5లో శనివారం పోషకాహార మాసోత్స వాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐసిడిఎస్ సిడిపివో కృష్ణకుమారి, సర్పంచ్ మారెళ్ల మమతలు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వలల తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, కూరగాయలు, ఆకుకూరలు,పండ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల గర్భిణీల్లో పిల్లల్లో రక్తహీనతను నివారించవచ్చని పేర్కొన్నారు. పోషకాహార మాసోత్స వాలలో భాగంగా పోషకాహార మాసోత్స వాలను నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కలి ్పంచారు అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర హాబీమున్నీసా బేగం, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాద్యాయురాలు జి సరోజిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఇమ్మడి పద్మ, సైదమ్మ, మల్లిక, నర్స మ్మ, నాగేంద్ర, మీనా, నాగరత్నం, సుశీల, సావిత్రి, ఆయా ముత్యాలు, గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

*పెనుబల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త ::*



పెనుబల్లి మండల పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల కమిటీ సభ్యులను వియం. బంజర్ ఎస్‌ఐ సూరజ్ అధ్యక్షతన సప్తపది గార్డెన్స్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి రూరల్ సిఐ సీహెచ్. హనోక్ పాల్గొని మాట్లాడుతూ వినాయక విగ్రహాల మండపాల ఏర్పాటుకు అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా తీసుకోవాలని అన్నారు. వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఉత్స వ కమిటీ సభ్యులు వినాయక మండపాల వద్ద నిత్యం అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్దకు పూజలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఉత్స వ కమిటీ సభ్యులకు సూచించారు. వృద్దులకు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు ఉదయం గం. 10.00ల నుండి రాత్రి గం. 10.00ల వరకు మాత్రమే తక్కువ ధ్వని స్పీకర్స్ వినియోగించాలని, అలాగే పోలీస్‌లు వారి సూచనలు పాటించకుండా డీజేలను ఉపయోగిస్తే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, లక్కీ డ్రాలను నిర్వహించడం, అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయడం, అసభ్యకర నృత్యాలు ఏర్పాటు చేయడంపై నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు. హిందూ సంప్రదాయానికి కట్టుబడి ఉండి అన్యమతస్తులు గౌరవించేలా నడుచుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులను కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలే తప్పా, కించపరిచే విధంగా వ్యవహరించొద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావివ్వకుండా, భక్తి శ్రద్దలతో గణేష్ నవరాత్రి ఉత్స వాలను జరుపుకోవాలని, నవరాత్రి ఉత్స వాల ప్రత్యేకతలు.. పవిత్రతను పాటిస్తూ.. పోలీస్‌లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, చింతనిప్పు సత్యనారాయణ, కొప్పుల గోవిందరావు, కోమటి ప్రసాద్, తాళ్ళూరి శేఖర్‌రావు, తడికమళ్ళ తాతారావు, గణేష్ ఉత్స వ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మోహన్‌బాబు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*





బూర్గంపమాడ్ మండల మొరంపల్లిబంజర జడ్పీఉన్నత పాఠశాలలో మోహన్‌బాబు సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడంతో పాటు వారి భవిష్యత్తుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారు. వారికి సామాజిక అంశాలను వివరిస్తున్నారు. సమాజంలో ఉత్తమపౌరులుగా రాణించేందుకు శ్రమిస్తున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి నేరాల నియంత్రణకు కృషి చేశారు. సైన్స్ పేర్‌లో భాగంగా తయారు చేసిన ఆటోమెటిక్ శానిటైజర్ రాష్ట్రస్థాయిలో పురస్కారానికి ఎంపికైంది. సారపాక రోటరీ క్లబ్, ఐటీసీ వావ్ ఆధ్వర్యంలో పాఠశాలను స్వచ్ఛ విద్యాలయంగా రూపొందించడంలో శ్రమించారు. హరితహారంలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. ఇంతకుముందు నకిరిపేట పాఠశాలలో పనిచేసిన సమయంలో పాఠశాలను ప్రాథమికోన్నత స్థాయి నుండి ఉన్నత పాఠశాలగా ఉన్నతికరించడంలో కృషి చేశారు. నాగినేనిప్రోలు జడ్పీటీసీ ఉన్నతపాఠశాలలో పనిచేసి నప్పుడు విద్యాభివృద్ధికి చేయూతనందించారు. ఈ సేవలను దృష్టిలో ఉంచుకుని రెండు అంతర్జాతీయ పురస్కారాలు, రెండు జాతీయ అవార్డులతో పాటు 12 పురస్కారాలు దక్కాయి.




# ముమ్మరంగా ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం



*కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాలలో ముమ్మరంగా ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం జరుగుతున్నట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. ఆయా మండలాల పరిధిలోని తహశీల్దార్‌లు, ఆర్‌ఐలతో ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఓ తెలిపారు. డివిజన్ పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మొత్తం 2 లక్షల 22 వేల 592 ఓటర్లకు గాను 85 వేల ఓటర్లు ఓటర్లు ఐడికి ఆధార్ అనుసంధానం పూర్తైనట్లు తెలిపారు. పోలింగ్ బూత్‌లు 287కు గాను 287 మంది బూతు స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలు ఆయా మండలాలకు చెందిన తహశీల్దార్‌లు సమీక్షలు నిర్వహించి ముమ్మరంగా అనుసంధానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆధార్ అనుసంధానం పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు.

# వ్యవసాయశాఖ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం



*కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో శనివారం నేలలో నిల్వ ఉన్న భాస్వారాన్ని కరిగించి మొక్కకు అందజేయు బ్యాక్టిరియా (పిఎస్‌బి) వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్వారాన్ని కరిగించే బ్యాక్టిరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులకు కార్డులు పంపిణీ



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఉప్పుసాక, పినపాక పట్టీనగర్, అంజనాపురం, మొరంపల్లిబంజర్, వేపలగడ్డ, లక్ష్మీపురం, నకిరిపేట, టేకులచెరువు, ముసలమడుగు, కృష్ణసాగర్, ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు, సారపాక, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, సోంపల్లి నకిరిపేట గ్రామపంచాయతీల పరిధిలోని 1665 మందికి నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆయా గ్రామపంచాయతీలకు వెళ్ళి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, పంచాయతీ సెక్రటరిలు, టిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# దళిత ప్రజాప్రతినిధిపై ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**కూసుమంచి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నేలకొండపల్లి మండలంలో ఆసరా పింఛన్ల పంపిణీ శుక్రవారం జరిగే సమయంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి నేలకొండపల్లి ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్యను నీ సంగతి చూస్తా అని బెదిరించటం, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు కూడా జాగ్రత్త అని బెదిరించటం పై ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్, కూసుమంచి మండల ఎస్సీ సెల్ బాధ్యుడు కనకం మైసయ్య శనివారం ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పాలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల వారు ఎమ్మెల్యేగా గెలిపించిన వారినే నీ సంగతి



చూస్తా, జాగ్రత్త అని బెదిరించటం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలన్నారు. దళిత ప్రజా ప్రతినిధులను బెదిరించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అందుకు బేషరతుగా ఎమ్మెల్యే దళితులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు తన విధులు తాను నిర్వహించకుండా రాజకీయాల్లో జోక్యం చేసుకొని దళిత ఎంపిటిసిని బెదిరించటం ఏమిటని ప్రశ్నించారు. ముందురోజుల్లో ఇలాగే వ్యవహరిస్తే గ్రామాల్లోకి వచ్చినప్పుడు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే చూస్తు ఊరుకోమని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వల్లనే తమరు ఎమ్మెల్యే స్థానంలో ఉన్నారని అట్టి విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎం.డి.కలీం, పెండ్ర అంజయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, జుజ్జులరావుపేట విద్యాకమిటీ ఛైర్మన్ కణతాల నాగయ్య, బి.సి. మండల నాయకుడు నాగేశ్వరరావు యాదవ్, మండల యువజన నాయకులు ఆలేటి రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన రాయల



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు శనివారం విస్తృతంగా పర్యటించి ఇటీవల మరణించిన కుటుంబాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. 'కొక్కిరేణి గ్రామాల్లోని ఉడుగు రామయ్యను, ఎలకొండ నాగేశ్వరరావు, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, తిరుమలాయపాలెలో సాల్మన్‌రాజు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎర్రగడ్డ గ్రామంలో బత్తుల రాధాకృష్ణను సతీమణి రామలక్ష్మి ఇటీవల మృతి చెందగా రాధాకృష్ణను కలిసి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పైనంపల్లి గ్రామంలో గడ్డిగుంట్ల రాములు మరణించగా వారి కుటుంబాన్ని ఏలివారిగూడెం గ్రామ సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి, తల్లి వెంకటమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. దమ్మాయిగూడెం గ్రామంలో యువకుడు వల్లపు రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రాయల వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, కిసాన్ కాంగ్రెస్ నాయకులుబాజా సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకఉలు బత్తుల రమేష్, నాగుల్ మీరా, పిడమరినత రాజేష్, మల్లుసూర్ పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సి.వై.పుల్లయ్య డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వి.ఆర్.ఏలకు ప్రజాపంథా నాయకులు సంఘీభావం తెలియజేశారు. పుల్లయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉంటుంది కానీ నేడు చాలీ చాలని జీతాలు ఇస్తున్నారని అవి ఏమాత్రం కుటుంబ పోషణకు సరిపోవట్లేదని, మార్కెట్లో ధరలు మండిపోతున్నాయని, ఒక్కొక్క రోజు వీఆర్‌ల్ర కుటుంబాలు పస్తులుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించి వారికి పేస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు, ఆవుట్‌సోర్సి ంగ్, కాంట్రాక్టు వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. వీఆర్ఏలకు సంఘీభావం తెలిపిన జిల్లా నాయకులు ఆర్.శివలింగం, ఆరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారావు, జిల్లా నాయకులు ఆరెంపుల వెంకన్న, ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు, ఎదుళ్లచెరువు సర్పంచ్ మౌనిక, మహేష్, దీక్షలో కూర్చున్న విఆర్ఏలు మెంటం శ్రీనివాస్, రామకృష్ణ, సుదర్శన్, మాధవరావు, నర్సయ్య, జ్యోత్స్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయంత్రం కల్లా నిమజ్జనాలు పూర్తి చేసుకోండి

**ముదిగొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

గణేస్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు గణేష్ నిమజ్జనాన్ని సాయంత్రం కల్లా పూర్తి చేసుకోవాలని ముదిగొండ నాగరాజు పేర్కొన్నారు. మన



కేంద్రమైన ముదిగొండంలోని స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తోట నాగరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..... మండలంలో 120పైగావిగ్రహాలను ఏర్పాటు చేశారని కొంతమంది మాత్రమే ఆన్‌లైన్ చేసుకున్నారని తప్పనరిగా మిగతావారు కూడా ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున డీజేలకు ఇటువంటి పర్మిషన్ ఇవ్వలేదని ఇది పోలీస్ కమిషనర్ ద్వారానే ఆదేశాలు అందాయని ఎవరైనా తెలియక డీజేలకు అడ్వాన్స్ ఇస్తే వాటిని రిటర్న్ తీసుకోవాలని సలహా ఇచ్చారు. అదే కాకుండా డీజేను ఏర్పాటు చేస్తే వారిఇన చీజ్ చేస్తామని హెచ్చరించారు. గణేష్ స్టేజీల దగ్గర కరెంటు పట్ల జాగ్రతనత తీసుకోవాలని గతంలోనూ ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయని అందువలన కరెంటు పట్ల జాగ్రత్తలు తీసుకొని బాధిత కమిటీ సభ్యులపై ఉందన్నారు. నిమజ్జనం రోజు తాగి దేవుడు దగనగరికి వెళ్ళటం తప్పని అలానే డ్రైవింగ్ చేయడం నేరమన్నారు. దేవుడు ప్రసాదం చేసే పులిహోరలో నేచరల్ నిమ్మకాయ, చింతపండు, దొబ్బకాయల వంటివి చేసేనత మంచవని ఎటువంటి పరిస్దితులలో నిమ్మ ఉప్పుని వాడవద్దని లేట్ అవుతున్న కొద్ది పులిహోర పొరునిగా తయారవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది కిషోర్, నరేష్, ముదిగొండలో పాటు వివిధ గ్రామాల నుండి గణేష్ కమిటీ నిర్వాహకులు సభ్యులు పాల్గొన్నారు.

## 'ఉత్తమ రైతు' అవార్డు అందుకున్న 'మంకెన'



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్శిటి ఎనిమిదవ వ్యవస్దాపక దినోత్సవం సందర్బంగా సిఆర్‌ఐ పంప్స్ వారు ఏర్పాటు చేసిన ఉత్తమ రైతు పురస్కారం అవార్డును చెన్నారం గ్రామంకు చెందిన అభ్యుదయ రైతు మంకెన వెంకటేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. సేంద్రియ పద్దతిలో బిందు సేద్యం ద్వారా నీటి యద్దడిని తగ్గించి చెరకు సాగులో అధిక దిగుబడులను (ఎకరానికి 55 టన్నుల చెరకు దిగుబడులు) సాధించినందుకు గాను మంకెన వెంకటేశ్వరరావుకు ఈ పురస్కారం అవార్డు దక్కింది. అవార్డు గ్రహీత మంకెన మాట్లాడుతూ ఉత్తమ రైతు పురస్కారం అవార్డు అందుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తమ కష్టంతో పాటు సేంద్రీయ పద్దతిలో చెరకు సాగు పద్దతిని ప్రోత్సహిస్తున్న మధుకాన్ షుగర్స్ యాజమాన్యంకు, అధికారులు, సిబ్బం దికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ రైతు పురస్కారం అవార్డు మంకెన వెంకటేశ్వరరావుకు లభించడం పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## అధ్వానంగా బచ్చోడు -హస్నాబాద్ బీటీ రోడ్డు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బచ్చోడు నుండి హస్నాబాద్ వెళ్లే బీటీ రోడ్డు అధ్వాన్నంగా ఉంది. అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవట్లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మారుమూల ప్రాంత అభివృద్ధికి రూ. కోట్లు ఖర్చు చేసి రహదారులను బీటీ రోడ్లను నిర్మిస్తుంటే వేసిన రోడ్లు కూడా నడుముల లోతు గుంతలు పడి వాహనదారులు నరకయాతన ప్రయాణాలు చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా హస్నాబాద్ నుండి బచ్చోడు మధ్యలో ఉన్న రోడ్డు మరమ్మత్తులు మరిచి నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు. రాత్రి సమయంలో భారీ గ్రానైట్ వాహనాలు తిరగడం వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణం మరీంత కష్టంగా మారింది. ఇటీవల పలుమార్లు ద్విచక్ర వాహనాలు ప్రమాద బారిన పడ్డాయి. కావున అధికారులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మత్తుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. స్దానిక పాలురు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి రోడ్డు మరమ్మత్తులకు సహకరించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వెయ్యి మంది భక్తులకు అన్నదానం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో నేలకొండపల్లి పదవ వార్డు నందు మామిడి కృష్ణ, సుభద్ర ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద శనివారం జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం, వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, యడవల్లి నాగరాజు, చిట్యాల రమేష్, కాశబోయిన మల్లయ్య, చెరుకు రంగయ్య, మామిడి శ్రీను, మామిడి రాము, గోపి, సైదులు, అప్పారావు, నవీన్, మైసా జగదీష్, జ్ఞానేశ్వర్, గోవర్దన్, ముత్తమ్మ, సీతమ్మ, వీరబాబు, సంతోష్ , సతీష్ పాల్గొన్నారు.

## రామకృష్ణను పరామర్శించిన రాయల

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పురోహితులు ఇంగువ రామకృష్ణను శనివారం నేలకొండపల్లి నందు జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఇంగువ రామకృష్ణ ఆరోగ్య పరిస్దితిని, ప్రమాదంకు గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు

# నిరుపయోగంగా ఉన్న పరికరాల వివరాల నివేదిక పంపాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :**

ఏటిడిఓ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో నిరుపయోగం ఉన్న ఆరో ప్లాంట్స్, కరెంటు సంబంధించినవి, అలాగే శానిటేషన్, మంచినీటి సౌకర్యం విద్యార్థుల రక్షణ కొరకు మస్కిటో కాయిల్‌కు సంబంధించిన మిషన్స్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత ఏటిడీఓలకు ఆదేశించారు. శనివారం నాడు తన చాంబర్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏటిడిఓలతో పాఠశాలల పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆర్వోప్లాంట్ రిపేర్‌లో ఉంటే వెంటనే రిపేరు చేయించి, పిల్లలకు మంచినీళ్లు అందేలా చూడాలని, అలాగే మిషన్ భగీరథకి సంబంధించిన నీటి సరఫరా పాఠశాలకు వచ్చేలా చూసి దానికి సంబంధించిన పిల్లల సంఖ్యను బట్టి పంపు ఏర్పాటు, అక్కడ మడుగు రాకుండా చూడాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థులు టాయిలెట్స్ సరిగా ఉపమోగించుకునేలా హెచ్ఎంలు బాధ్యత వహించాలని, బాలికల పాఠశాలలో తప్పనిసరిగా డస్ట్ బిన్స్ అందుబాటులో ఉంచాలని, పిల్లలు సానిటరీ ప్యాడ్స్ డస్ట్‌బిన్‌లో వేసే విధంగా సంబంధిత మహిళా టీచర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అలాగే కిటికీల దగ్గర మస్కిటో



మిషన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వోప్లాంట్ రిపేరు, సీసీ కెమెరాలు రిపేరు, బయోమెట్రిక్ సంబంధించినవి రిపేర్లు పూర్తిస్థాయిలో రిపేర్ అయ్యే విధంగా చూడాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీకి ఆదేశించారు. పిఎంహెచ్ హాస్టళ్లకు, ఆశ్రమ పాఠశాలకు అదనంగా బయోమెట్రిక్స్ ఉంటే ఏటిడిఓ వారిగా రిపేరు చేసే వారిని గుర్తించి రిపేర్ చేయించాలని, అలాగే స్టీమ్ కుక్కర్లో రిపేరు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సోమవారం నాటికి నాకు అందజేస్తే వాటిని కూడా రిపేర్ చేయించడానికి కృషి చేస్తానని అన్నారు. సోమవారం నుండి ప్రతి ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛ ఆశ్రమ కార్యక్రమం నిర్వహించే విధంగా సంబంధిత ఏటిడివోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ప్రతిరోజు వారి పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని టాయిలెట్స్, గ్రౌండ్, స్కూలు, డార్మెటరీ, క్లాస్ రూమ్స్, బాత్రూములు, ఫెన్సింగ్, తరగతి గదిలోని ఫ్లోర్, పాఠశాలల్లోని ఫ్యాన్లు, కరెంటు ఇతర కార్యక్రమాలు ఉపాధ్యాయులు, పిల్ల చేత శ్రమదాన రూపంలో చేయాలని, వాటర్ ట్యాంక్, ల్యాబ్, స్టోర్, కిచెన్ షెడ్లు, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లకు సున్నం వేయించాలని, నీరు నిల్వ ఉన్న దగ్గర దోమల ప్రబల కుండ లార్వా చల్లించాలని, అవసరమైతే పిల్లల తల్లిదండ్రులను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుతం డివిజన్ స్థాయి క్రీడలు నడుస్తున్నందున వారిని 12వ తేదీ వరకు కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో జిల్లా స్థాయి క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేకమైన టీ షర్ట్లు, షూస్, కలర్ డిజైన్ చేసి తనకు సమర్పించాలని, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో ఏమైనా రిపేర్‌లో ఉంటే త్వరతగతిన పూర్తి చేయాలని, పిల్లలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఆటలో మన విద్యార్థులు విజయం సాధించేలా, సంబంధిత పిడీలు, పిఈటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థుల క్రీడల విషయంలో ఎవరు అశ్రద్ధ చేయకూడదని ఆయన అన్నారు. అలాగే పాఠశాలల్లో డ్యూయల్ డెస్క్ టేబుల్లు, మంచాలు, డైనింగ్ టేబుల్లు, ఎక్స్ట్రా ఉన్న దగ్గర వాటిని వేరే పాఠశాలలకు తరలించడానికి సంబంధిత ఏటిడివోలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఖమ్మం డిటిడివో కృష్ణ నాయక్, ఏసీఎంవో రమణయ్య, ఖమ్మం ఎసిఎంఓ రాములు, ఏటిడివోలు నరసింహారావు, చంద్రమోహన్, రూపా దేవి, తిరుమలరావు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓ సోమశేఖర్ శర్మ పర్యటన

**దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ శనివారం మండల ంలో పర్యటించారు. ముందుగా మండలం లోని గోపాలపురం యుపిఎస్ పాఠశాలను సందర్శించి మన ఊరు మన బడి కార్యక్రమాలను పరిశీలించారు. అదే విధంగా విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్న భోజ నాన్ని పరిశీలించారు. అక్కడ నుండి రాచూరు పల్లి యుపిఎస్ పాఠశాలను సందర్శిం చి విద్యార్థులందరికి పుస్తకాలు వారి వద్దనే ఉంచాలని, ప్రతీ విదా ్యర్థి రాసిన ప్రతీనోట్స్‌ను కరెక్ట్ చేయాలని ఉపాధ్యాయు లకు సూచిం చారు. అదే విదంగా మల్కారం ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష

**- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**- 187 కేంద్రాల్లో హాజరుకానున్న 98,882 మంది అభ్యర్థులు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ రాత పరీక్ష కోసం తెలంగాణలోని 8 జిల్లాల్లోని 187 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డైరెక్టర్ (పా) ఎస్.చంద్రశేఖర్ వెల్లడించారు. మొత్తం 177 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేయగా 1.02 లక్షల మంది ధరఖాస్తు చేసుకున్నారని, అయితే అర్హతలున్న 98,882 మందికి హాల్‌టిక్కెట్లు జారీ చేశామని అన్నారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను సింగరేణి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని అన్నారు. హైదరాబాద్ - 1,2, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణకు ప్రతీ రీజియన్‌కు ఒక్కో చీఫ్ కో ఆర్డినేటర్‌ను నియమించామని, ప్రతీ కేంద్రానికి పర్యవేక్షకులు ఉంటారని అన్నారు. పరీక్ష పర్యవేక్షణ కోసం 17 మంది చీఫ్ కో ఆర్డినేటర్లను అలాగే ప్రతీ సెంటర్‌కు ఒక అధికారిని కో ఆర్డినేటర్‌గా నియమించినట్లు చెప్పారు. కరీంనగర్, హైదరాబాద్-1, హైదరాబాద్ -2, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.

## యంత్రాల పాత్ర కీలకం

**ప్రతి రోజు 30వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి**

**- మణుగూరు ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త,సెప్టెంబర్03ః**



అందరూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా కోసం కృషి చేయాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో యంత్రాల పాత్ర కీలకమని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం పీకేఓసీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమిష్టికృషితో ఏరియాకు సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించేందుకు పక్కా ప్రణాళికతో పనులు నిర్వహించాలన్నారు. రక్షణతో కూడిన కోల్ పొడక్షన్‌కు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు పనిగంటలు 14 నుంచి 18 గంటల వరకు పెంచడం ద్వారా అనుకున్న లక్ష్యాలను అధికమించి వచ్చున్నారు. సమిష్టి కృషితో కోల్ ప్రొడక్షన్, ట్రాన్స్‌పోర్టు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గనుల్లో కోల్ టార్కెట్ సాధించేందుకు పక్కా ప్లానింగ్‌తో పని చేయాలని, యంత్రాలను పూర్తి స్థాయిల్లో సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఆప్‌లోడింగ్ ఉద్యోగులకు ధీటుగా సింగరేణి ఉద్యోగులు పనిచేస్తే అధికోత్పత్తి సాధించి లాభాలు పెంచుకోవచ్చు అన్నారు. 2022-23 వార్షిక లక్ష్యం 118 లక్షల టన్నులను అధికమించి బొగ్గు ఉత్పత్తి సాధించాలన్నారు. ప్రతి రోజు 60వేల క్యూబిక్‌మీటర్ల ఓబీ వెలికితీయాలని, 30వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, పీకేఓసీ మేనేజర్ మాలోత్ రాముడు, ఎస్వోఎం రాంబాబు, శ్రీనివాస్, మదార్‌సాహెబ్, టీబీజీకేఎస్ నాయకులు సీహెచ్ అశోక్, బుద్దా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యం అందక నిండు గర్భిణీ మృతి

**-తల్లి, బిడ్డ మృతికి ఏరియా ఆసుపత్రి వైద్యులే కారణం అంటున్న మృతురాలి కుటుంబసభ్యులు**

**-దీర్ఘకాలిక వ్యాధితో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ ఆరోగ్యపరిస్థితిని ముందే హెచ్చరించామంటున్న వైద్యులు**

**-రెండు నిండు ప్రాణాలు కోల్పోవడానికి వైద్యనిపుణుల కొరతే కారణమా ...?**

**భద్రాచలం, ప్రభాతవార్త ::**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాల నందు నిండు గర్భిణీ పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి ముందుగా గర్భంలోని శిశువు, కొంత సమయం వ్యవధిలో తల్లి ప్రాణాలు విడిచిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. శుక్రవారం ఉదయం సుమారు 10.45 నిమిషాలకు భద్రాచలంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన నగటి రాధామణి (22)ని వెంకటేష్ అనే వ్యక్తి తన భార్య పురిటి నొప్పులతో బాధపడుతుందని, భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. రాధామణిని పరిశీలించిన వైద్యులు ఈమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తక్షణమే కొత్తగూడెం లేదా ఖమ్మం ఏరియా ఆసుపత్రులకు తరలించమని సూచించారు. అయితే మధ్యాహ్నం సమయం వరకు కుటుంబసభ్యులు రాధామణిని ఏరియా ఆసుపత్రికిలోనే ఉంచి వారినే వైద్యం చేయమని ప్రాధేయపడ్డారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో తల్లి, బిడ్డలకు ప్రాణాపాయం ఉంది. తక్షణమే ఇక్కడి నుండి తీసుకెళ్ళామని వైద్యులు ఒత్తిడి తేవడంతో, సాయంత్రం 4 గంటలకు భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. రాధామణి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబసభ్యులకు ముందుగానే తెలియజేసి వారి అనుమతితో శాస్త్ర చికిత్స ప్రారంభించి ప్రసవం చేశారు. తల్లిగర్భంలోనే శిశువు మరణించడంతో ప్రసవం అనంతరం మరణించిన శిశువును కుటుంబసభ్యులకు వైద్యులు అందించారు. కనీసం తల్లి అయినా ప్రాణాలతో దక్కితే చాలు అని కుటుంబసభ్యులు కొండంత ఆశతోఎదురుచూస్తున్న వారికి అధిక రక్తస్రావం జరగడం వలన తల్లి రాధామణి కూడా మరణించినట్లు వైద్యులు తెలియజేయడంతో మృతురాలి బంధువులకు ఆవేశం కట్టలు తెంచుకుంది. తల్లిబిడ్డల చావుకు ఏరియా ఆసుపత్రి వైద్యులే కారణమని సరైన సమయంలో వైద్యం చేయకపోవడం వల్లనే ఇరువురుని కోల్పోయామని ఆవేదనతో మృతదేహాలతో ఏరియా ఆసుపత్రి వద్దకు వచ్చి ఆసుపత్రి వద్ద ఉంచి శుక్రవారం అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న సీ.ఐ నాగరాజురెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణ మృతుల బంధువులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేశారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం ఉదయం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు మృతదేహాలను అప్పజెప్పారు. ఆది నుండి ఏరియా ఆసుపత్రిలో ఇటువంటి అనేక సంఘటనలు చోటుచేసుకోవడంతో భద్రాచలంలోని ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు ఏరియా ఆసుపత్రి వైద్యుల పనితీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిత్యం ఏదోక అవాంఛనీయ సంఘటన ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకోవడం గమనార్హం.

ఈ అవాంఛనీయ ఘటనపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ముదిగొండ రామకృష్ణను ప్రభాతవార్త వివరణ కోరగా ... శుక్రవారం ఉదయం సుమారు 10.45 నిమిషాలకు రాధామణి అనే గర్భిణీ స్త్రీ ప్రసవం కొరకు తన భార్య అని చెప్పబడే వెంకటేష్ సమక్షంలో ఆసుపత్రిలో చేరిందని, ఈమె పరిశీలించిన వైద్యులు దీర్ఘకాలిక వ్యాధి అయిన సికిల్‌సెల్ఎనిమియా వ్యాధిగ్రస్తురాలు అని, ఈమెకు ప్రసవం కష్టతరంతో కుడుకున్నదని, ఈ ఏరియా ఆసుపత్రి నందు రాధామణి ప్రసవానికి అవసరం అయిన వైద్యనిపుణులు ఫిజిషియన్ లేరని, అదేవిధంగా గైనకాలజిస్ట్ కూడా అందుబాటులో లేరని, ఈమెను తక్షణమే కొత్తగూడెంలోని మాతా శిశు ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించామని తెలియజేశారు. ఆలస్యం చేసే కొద్ది తల్లిబిడ్డల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని కుటుంబసభ్యులకు ముందే తెలియజేసినా వారే తాత్సారం చేస్తూ సమయాన్ని వృధా చేస్తూంటే నేను కుటుంబసభ్యులతో స్వయంగా మాట్లాడి పరిస్థితిని వివరించానని తెలియజేశారు. వైద్యపరీక్షల అనంతరం మధ్యాహ్నం సుమారు 12.30 నిమిషాలకు కొత్తగూడెం ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించిన సాయంత్రం 4 గంటల వరకు కాలం వెల్లదీసి సుమారు 4.10 నిమిషాల సమయంలో భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తీసుకుని వెళ్ళి ప్రసవం చేయించారని, అప్పటికే పరిస్థితి విషమించడంతో తల్లిబిడ్డలు ఇరువురు మరణించారని తెలిపారు. కుటుంబసభ్యుల నిర్లక్ష్యాన్ని ఏరియా ఆసుపత్రి వైద్యులపై రుద్దడం సబబు కాదని ఏరియా ఆసుపత్రి వద్ద ఆందోళన చెయ్యవద్దని, మిగిలిన పేషెంట్‌లకు ఇబ్బందిగా కలుగుతుందని, ఎంత చెప్పినా కుటుంబసభ్యులు వినకపోవడంతో స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలియజేశారు.